# రామాయణం – కొత్త కోణం

(ఆధునిక శాస్త్రీయ సమాచారం – సందేహాలు & సమాధానాలు)

**డా. హరి ఉమాకాంతా రావు**

**విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ,**

**మాజీ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ప్రభుత్వం**

# Ramayanam Kotta Konam

**(Ramayanam–New look)**

**(Scientific Information-Doubts & Clarifications)**

**Dr. Hari Umakantha Rao**

All rights reserved

All rights reserved. Normally no part of this publication may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical without the prior permission in writing from the author or the publisher. However in order to farward the vedicand epic eras, the readers are authorized to extract small portions of this book, and produce these with proper acknowledgement, citing the names of the author, the publication and the relevant page numbers

No responsibility for loss caused to any individual or organization acting on or refraining fromactions as a result of the material in this publication can be accepted by the publisher or author.

The content of this book is the sole expression an opinion of the author and not of the publisher. The publisher is no manner is liable for any opinion or views expressed by the author. While best efforts have been made in preparing this book, the publisher makes no represention or warranties of any kind and assumes no liabilities of any kind with respect to the accuracy or completeness of the content and specifically disclaims any implied warranties of merchantability or fitness of the use for a particular purpose

The publisher believes that the content of this book doesnot violate any exsiting copy right /ntelectual property of others in any manner whatsoever. However in any case any source has not been attributed, the publisher may be notified in writing for necessary action.

First published: March 2026

Published by: H.Umakantha Rao, Villa 12, Urban Villas, Gandipet, Hyderabad, 500075

# అంకితం



**ఈ పుస్తకం వ్రాయాలనే సంకల్పం శ్రీసీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్ర ప్రభువుది. ప్రేరణ, శక్తి ఇచ్చినది శ్రీహనుమంతుల వారు. శ్రీరామచంద్ర ప్రభువు పాదారవిందములకు**

**ఈ గ్రంథం అంకితం చేస్తున్నాను.**

**శ్రీమాత్రే నమః**



రామాయణం వంటి ఇతిహాసాలు భారతదేశపు సాంస్కృతిక వారసత్వంలో కీలకమైన భాగాలు. ఇవి తరతరాలుగా ప్రజలకు స్ఫూర్తిని ఇస్తున్నాయి.

- **స్వామి వివేకానంద**

రామాయణం భారతీయ ఆదర్శాలు మరియు ధర్మం యొక్క ఇతిహాసం. ఇది మానవజాతికి నైతిక విలువలు, ఆధ్యాత్మిక కార్యకలాపాలు మరియు సామాజిక బాధ్యతలను బోధిస్తుంది.

- **డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్**

**భారత మాజీ రాష్ట్రపతి మరియు పండితుడు**

శ్రీరాముడిగా దేవుడే మనకు మంచి జీవితాన్ని గడపడానికి మార్గాన్ని చూపించాడు కాబట్టి శ్రీ రామాయణం అత్యంత పవిత్రమైనది మరియు ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. ప్రతి కాండ పారాయణం వల్లకొన్ని నిర్దిష్ట ప్రయోజనాలు లభిస్తాయి.

- **శ్రీ కేశవ వాజపేయ స్వామి**

రామాయణం నుండి నేర్చుకోవలసిన పాఠాలు భారతీయ దౌత్యానికి కూడా వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, సంకీర్ణాలను ఎలా నిర్మించాలి మరియు దౌత్యపరమైన నైపుణ్యాలను ఎలా ప్రదర్శించాలి వంటి విషయాలను ఆయన హనుమంతుడు మరియు శ్రీకృష్ణుడి ఉదాహరణలతో వివరించారు.

- **డాక్టర్ ఎస్. జైశంకర్ (విదేశాంగ మంత్రి)**

# విషయ సూచిక

రామాయణం – కొత్త కోణం (ఆధునిక శాస్త్రీయ సమాచారం- సందేహాలు-సమాధానాలు) 1

Ramayanam Kotta konam 2

అంకితం 3

1 వ అధ్యాయము - ఈ రచన ఎందుకు ? 28

2 వ అధ్యాయం - వివిధ రామాయణాలు 34

3 వ అధ్యాయం-రామాయణం మునులు, ఋషులు,పారాయణం చేయడానికి కారణం ఏమిటి? 44

4 వ అధ్యాయం- రామాయణ గాథ ఎప్పుడు వ్రాయబడ్డది ? 46

6 వ అధ్యాయం-రామాయణం ఎందుకు చదవాలి ? 52

7 వ అధ్యాయం-వాల్మీకి రామాయణం వ్రాయడానికి వెనుక విశ్వ రచన 56

8 వ అధ్యాయం - రామాయణం కేవలం రామ కథ మాత్రమేనా ? 59

9వ అధ్యాయ౦-శ్రీరాముడుని ప్రజలు గుండెలలో ఎందుకు పదిలంగా పెట్టుకున్నారు ? 66

10 వ అధ్యాయం- అసలు రామాయణం జరిగిందా? లేక కాల్పనిక కథనా ? 70

11. రామాయణం జరగలేదని నిరూపించడానికి కొంతమంది హేతువాదుల ప్రయత్నాలు: 72

12 వ అధ్యాయం - రామాయణం గురించి మహాభారతంలో ప్రస్తావనలు 76

13 వ అధ్యాయ౦ - రామాయణం చదివినప్పుడు ఈ నాటి యువతకు వస్తున్న సందేహాలు 78

14 వ అధ్యాయం - రామాయణం అసలు ఎప్పుడు జరిగింది? ఈ యుగాల లెక్కలు ఏమిటి? ఏవి నిజం? ఆధునిక శాస్త్రీయ పద్ధతుల ద్వారా నిర్ధారించిన విషయాలు ఏమిటి? వీటికి ఆధారాలు ఏమిటి? 81

15 వ అధ్యాయం - రామాయణం అనేక సార్లు జరిగిందా? 127

16 వ అధ్యాయం - రామాయణానికి శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయా? 131

17 వ అధ్యాయం - రామ సేతువు నిర్మాణం: 177

19 వ అధ్యాయం- లంకా నగరంలో ఆధారాలు: 193

20వ ఆధ్యాయం - రామాయణంలో చెప్పిన భౌగోళిక పరిస్థితులు ఇప్పుడు కలుస్తున్నాయా? 196

21వ అధ్యాయం 199

సీతారాముల వివాహ సమయానికి వారి వయస్సులు ఎంత? 199

22వ అధ్యాయం - సీతా రాముల వివాహం ఎప్పుడు అయింది ? 209

23వ అధ్యాయం - లంక ఎక్కడ ఉన్నది? రావణాసురుని లంక, శ్రీలంక ఒకటేనా? 212

24 వ అధ్యాయం - అసలు హనుమంతుడు గాలిలో ఎలా ఎగిరాడు ? అది సాధ్యమా ? 251

25 అధ్యాయం -వానరులు ఎవరు? వారు ఎలా ఉండే వారు? హనుమంతుడు, వాలి, సుగ్రీవుడు ,ఎలా ఉండేవారు ? వారిలో మగవారికి తోకలు ఉన్నాయి? మరి ఆడవారికి లేవు- ఎందువల్ల ? 262

26 వ అధ్యాయం- శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, హనుమంతుడు ఎలా ఉండేవారు? 272

29 వ అధ్యాయం - రావణాసురుడు, కుంభకర్ణుడు ఎలా ఉండేవారు? రావణుని రూపు రేఖలు 294

31 అధ్యాయం -రావణాసురునుకి ఉన్న శాపాలు 306

33 వ అధ్యాయం - రామాయణ కాలంలో విమానాలు ఉన్నాయా? అప్పుడు అంత శాస్త్ర పరిజ్ఞానం ఉందా ? పుష్పక విమానం ఎలా సాధ్యం? 312

35 వ అధ్యాయం - రామాయణ కాలంలో గూఢచారి వ్యవస్థ ఎలా ఉండేది ? 317

36 వ అధ్యాయం -వాల్మీకి మహర్షి చెప్పిన కోట్లమంది వానరుల లెక్క ఏమిటి? 319

41 వ అధ్యాయం - శ్రీరాముని అయనం –అంటే ప్రయాణం- పట్టాభిషేక వివరాలు 343

44 వ అధ్యాయం - రామాయణంలో శ్రీరాముని ప్రతాపం : 375

45 వ అధ్యాయం - సినిమాలలో చూపిన కొన్ని విషయాలు వాల్మీకి రామాయణంలో లేవు. వాటిలో కొన్ని 378

46 వ . అధ్యాయం - శంబూక వధ పై భిన్న అభిప్రాయాలు : శూద్రుడైన శంభూకుడిని ఏం తప్పు చేశాడని శ్రీరాముడు వధించాడు? 379

47 వ అధ్యాయం - వాల్మీకి రామాయణం, తులసీ దాస్ రామాయణంలో ఉన్న భేధాలు 385

48 వ అధ్యాయం - రామాయణంలో రాజకీయ (political) అంశాలు : 388

49 వ అధ్యాయం – నిర్వహణ ( Management) అంశాలు. 399

51 వ అధ్యాయం - వాస్తు శాస్త్ర (Vastu) అంశాలు : 434

52 వ అధ్యాయం -రామాయణంలో ఆధ్యాత్మిక కోణం (Spiritual) 439

53 వ అధ్యాయం - రామాయణంలో ధర్మ సూక్ష్మాలు : 447

54 వ అధ్యాయం - రామాయణంలో కాల స్వరూపం గురించి: 451

55 వ అధ్యాయం - రామాయణంలో కొన్ని అద్భుత వర్ణనలు : 453

56 వ అధ్యాయం - పరిశోధనల గురించి పాశ్చాత్యులు చెప్పిన అసత్యాలు : 455

57 వ అధ్యాయం - రామాయణంలో భౌతిక శాస్త్రానికి అందని కొన్ని అంశాలు 458

References: 461

అనుబంధములు (Annexures) 464

**మానవ పరిణామం యొక్క కాలక్రమం** 479

**మానవ పరిణామ కాలక్రమం** 482

**పరిణామం గురించి బోధనా వనరులు** 488

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

## ఆధునిక శాస్త్రీయ కోణంలో అందించాలనే సదుద్దేశ్యం



శ్రీ ఉపద్రష్ట సూర్యనారాయణ మూర్తి గారు

జ్యోతిష శాస్త్ర పండితులు, పరిశోధకులు

నామ నక్షత్ర వివేచన' గ్రంథ రచయిత

పిబరే రామరసం అన్నారు సదాశివబ్రహ్మేంద్ర యోగి. రామనామామృతం ఎంత గ్రోలినా తనివి తీరదు. రామాయణమూ అంతే. వాల్మీకి మహర్షి రామాయణ మహా కావ్యాన్ని రచించిన తరువాత ఎందరో మహానుభావులు రామాయణాన్ని తమతమ మనో నేత్రాలకు దర్శనమైన రీతిలో రచించారు, రచిస్తూనే ఉన్నారు. ఒకటి రెండు అంశాలు మారినా మూల కథ మాత్రం ఒకటే విషయాన్ని దర్శింపజేస్తుంది. అదే 'రామో విగ్రహవాన్ ధర్మః '

మానవుడు ఏ విధంగా జీవించాలో ఆచరించి చూపించిన ధర్మ మూర్తి శ్రీరామచంద్రుడు. రామాయణ మహా కావ్యాన్ని రచించమని చెప్పడానికి తన ఆశ్రమానికి వచ్చిన నారదమహర్షిని "ప్రస్తుతం లోకంలో గొప్ప గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మాత్ముడు, కృతజ్ఞతాభావం కలిగినవాడు, సత్యమునే పలికేవాడు, ధృఢమైన సంకల్పం కలిగినవాడు, మంచి నడవడి కలిగినవాడు, అన్ని ప్రాణుల హితము కోరేవాడు, విద్యావంతుడు, సమర్ధుడు, అమిత సౌందర్యం కలిగినవాడు, ప్రతాపవంతుడు, క్రోధాన్ని జయించినవాడు, తేజస్వి, అసూయా రహితుడు, యుద్ధరంగంలో దేవతలు కూడా భయపడే వీరుడు' ఎవరైనా ఉంటే చెప్పమని

అడిగినపుడు నారద మహర్షి ఇన్ని గొప్ప గుణాలనూ కలిగినవాడు ఒకే ఒక్కడున్నాడు, అతడే దశరథ నందనుడైన శ్రీరామచంద్రుడు" అని శ్రీరాముడి గుణగణాలను వర్ణించి రామాయణ మహా - కావ్యాన్ని వ్రాయమని ప్రోత్సహిస్తాడు.

శ్రీరామచంద్రుడు ఆదర్శమూర్తి. వ్యక్తిగత క్షేమమూ, సమాజ క్షేమమూ కాంక్షించి అందరూ శ్రీరామాయణాన్ని చదవాలి. అయితే ఈ నాటి యువతరానికి అంతటి సుదీర్ఘ కావ్యము చదవడానికి తగినంత సమయమూ, ఓపికా ఉండడం లేదు అనే ఉద్దేశ్యంతోనూ, రామాయణ కావ్యంలోని వివిధ అంశాలను ఇంతకు ముందు ఎవ్వరూ చెప్పని విధంగా ఆధునిక శాస్త్రీయ కోణంలో అందించాలనే సదుద్దేశ్యంతోనూ బ్రహ్మశ్రీ హరి ఉమాకాంతా రావు గారు ఈ మహద్గ్రంథానికి శ్రీకారం చుట్టారు.

ఈ గ్రంథం 57 అధ్యాయాలుగా రచించారు. మొదటి అధ్యాయంలో ఈ గ్రంథాన్ని రచించడానికి గల కారణాలను విశదీకరిస్తూ శ్రీమద్వాల్మీకి రామాయణంలో చెప్పిన విషయాలతో పాటు ఆధునిక శాస్త్ర సాంకేతిక సమాచారాలను, అనేకమంది పరిశోధకులు, వ్యాఖ్యాతలు, రచయితలు వ్రాసిన విషయాలను, వివిధ మాధ్యమాల ద్వారా లభించిన విషయాలనూ సంకలనం చేసి వ్రాయడం జరిగిందని తెలియ జేసారు.

అందుకు తగినట్లుగానే నేడు ప్రాచుర్యంలో ఉన్న వివిధ రామాయణాలను గురించిన చర్చ, సర్వత్రా పారాయణం చెయ్యబడడంలో రామాయణ కావ్యంలో ఉన్న విశిష్టత, రామాయణం వ్రాయ బడిన కాలం, ఉత్తర కాండ ఎవరు వ్రాశారు, అసలు రామాయణాన్ని ఎందుకు చదవాలి, ఈ మహా కావ్యం వ్రాయడానికి వెనుక గల విశ్వ రచన, రామాయణంలోని రాజకీయ ఆధ్యాత్మిక ధార్మిక నిర్వాహక అంశాలు, రామాయణ చారిత్రకత, ఎప్పుడు జరిగింది, శాస్త్రీయ ఆధారాలు ఏమిటి?, పరిశోధనలు, మానవ జాతి చరిత్రపై పరిశోధనలు, రామ సేతువు, లంక, సుగ్రీవుడు చేసిన భూగోళ వర్ణన, యుగాల పరిమాణాల చర్చ, విషువత్తులు మొదలైన ఖగోళ సంబంధిత విషయాల చర్చ, రామాయణం పట్ల నేటి యువతకు వస్తున్న సందేహాలకు సమాధానాలు - ఇలా కేవలం రామాయణ కథాంశాలనే కాకుండా రామాయణం ద్వారా తెలియవలసిన విభిన్న విషయాలను ఎంతో చక్కగా విశ్లేషిస్తూ ఈ గ్రంధ రచన జరిగింది.

'రామాయణం – కొత్త కోణం' అన్న పేరుకు సంపూర్ణ న్యాయం చేస్తూ తాము చెప్పదలచుకున్న విషయాలను సప్రమాణంగా సహేతుకంగా చెప్పడంలో శ్రీ ఉమాకాంతారావు గారు సంపూర్ణంగా విజయం సాధించారు. వారు ఇంతకు ముందు 'జ్యోతిషంలో వాస్తవాలు - అపోహలు' అనే గ్రంథాన్నీ, 'స్త్రీ నిత్యసుమంగళి' అన్న పేరుతో సమకాలీన సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న అన్యాయాల మీదా, దురాచారాల మీదా మరొక గ్రంథాన్ని రచించారు. ఆ రెండు గ్రంథాలలోని విషయాలూ , ప్రస్తుతం రచించిన 'రామాయణం- కొత్త కోణం' అన్న గ్రంథంలో చర్చించిన విషయాలు సహజంగానే అందరూ బాగుండాలి అనే నైజం కలిగిన శ్రీ ఉమాకాంతా రావు గారిలో ఉన్న సామాజిక స్పృహకు అద్దం పడుతున్నాయి. అంత లోతైన విషయ వివేచన చెయ్యడానికి చాలా లోతైన అధ్యయనం, వివిధ శాస్త్ర జ్ఞానం, విశ్లేషణా శక్తి ఉండాలి. బ్రహ్మశ్రీ ఉమాకాంతా రావు గారిలో ఇవన్నీ సమృద్ధిగా ఉన్నాయి.

ఇంత గొప్ప గ్రంథం రచించి, మహామహులు ఎందరో ఉన్నా, ముందుమాట వ్రాయమని నన్ను కోరినపుడు అమిత సంభ్రమాశ్చర్యాలకు గురయ్యాను. నా పట్ల వారికి గల ఆదరాభిమానాలకు, నమ్మకానికి సదా కృతజ్ఞుడను. ఇది నా సుకృతంగా భావిస్తున్నాను. 'రామాయణం- కొత్త కోణం' గ్రంథం బహు జనాదరణ పొందాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

02-05-2026 భవదీయుడు

ఉపద్రష్ట సూర్యనారాయణ మూర్తి

హైదరాబాద్

# మరల ఇదేల?



శ్రీ హరి ప్రసాద బాబు

M.A., M.Phil, M.Ed

ప్రసిద్ధ లలిత కవి, నంది పురస్కార గ్రహీత

**చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరం ఏకైక మక్షరం ప్రోక్తం మహా పాతక నాశనం.**

దేవలోకంలో శతకోటి శ్లోకములకు విస్తరించిన శ్రీరామ గాథను నారద మహర్షి ప్రాచేతసునకు సూక్ష్మంగా శతశ్లోకీ రామాయణంగా ఉపదేశిస్తే, ఆ కవికోకిల కొన్ని వేల బీజాక్షరాలను మాలా రత్నాలుగా కూర్చుతూ 24 వేల శ్లోకాలతో మానవజాతికి మహితవరంగా సీతాయాః చరితంమహత్ అంటూ పౌలస్త్యవధ అనే నామాంతరంతో శ్రీరామచరిత్రను మానవజాతికి అందించాడు.

ఆ క్షణం నుండి నేటి వరకు కొన్ని వేల రామాయణాలు (బహుశః లక్షలు కూడా కావచ్చు) అన్ని భాషలలో వివిధ కావ్య రూపాలలో, కళారూపాలలో సాకారమై, నరజాతి చరిత్రలో విశిష్టమైన స్థానాన్ని పొందాయి. రామాయణం మానవ జాతికి నీతి నడవడి నేర్పిన మార్గదర్శక ఇతిహాసమైనది. కనుకనే జ్ఞానపీఠ పురస్కార గ్రహీత కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు మూడు దశాబ్దాల కాలము కఠినమైన తపస్సు చేసి రామాయణ కల్పవృక్షాన్ని మనకు అందిస్తూ "**మరలా ఇదేల రామాయణం బన్నచో. ఈ ప్రపంచకమెల్ల ఎల్లవేళ తినుచున్న అన్నమే తినుచున్నదినాడు తన రుచి బ్రతుకులు తనవి గాన చేసిన**

**సంసారమే చేయుచున్నది"** అంటూ సమాధానం చెబుతూ తన అనుభూతులను కలబోస్తూ రామ కథను అందించారు.

ఆ కల్పవృక్షపు తాకిడికి విషవృక్షాలు కుప్పకూలిపోయాయి. దానికి కారణము రామాయణము కల్పిత గాథ కాదు. ఒక లోకోత్తర పురుషుని, జాతికి దిశా దశా నిర్దేశకుని యదార్థ జీవన గాథ. ఈ చరిత్రను ఏ కోణం నుంచి చూచినా ఆ కోణానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తుంది అనడం యదార్థము.

అందుకే గత దశాబ్ద కాలానికి పూర్వము సివిల్ ఇంజనీర్ గా వృత్తి బాధ్యతలలో అహరహం శ్రమించి జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన డాక్టర్ హరి ఉమాకాంతరావు గారు (నా సోదరులు) పదవీ విరమణ కాలాన్ని ఆధ్యాత్మిక చింతనతో గడుపుతూ ఒక కొత్త కోణంలో రామాయణాన్ని దర్శించి తాను తరించడమే కాక మనలను కూడా తరింపజేయడం గొప్ప విషయము.

ఒకానొక పరిశోధకుడు సముద్రంలో ఏమేమి ఉన్నాయో తేల్చి చెబుతాను అని డంబాలు పలుకుతూ సముద్రపు ఒడ్డున వెతకీ వెతకీ అలసిపోయి చివరకు సముద్రంలో ఏమీ లేవు నత్త గుల్లలు తప్ప అన్నాడట. ఈనాడు కొందరి ధోరణి శ్రీమద్రామాయణాది ఇతిహాసాల పట్ల, సనాతన ధార్మిక సంప్రదాయాల పట్ల ఇలానే ఉంటోంది. మనసుపెట్టి వెతికితే అనంతమైన సంపద సముద్ర గర్భంలో దాగి ఉన్నట్లుగానే భారతీయ వాఙ్మయంలో చెప్పబడనటువంటి సాంకేతికత, శాస్త్ర విజ్ఞానము ఈనాడు అధునాతన రూపాన్ని సంతరించుకున్న విధంగా లేకపోవచ్చు కానీ నేటి శాస్త్ర సాంకేతిక విజ్ఞానానికి మూలాలను భారతీయ వేదాలలో పురాణ ఇతిహాసాలలో ఉన్నాయి.

భూగోళ విజ్ఞాన శాస్త్రము, జ్యోతిష, సాముద్రిక, శకున, శస్త్ర నిర్మాణ, అస్త్రప్రయోగ, యుద్ధనీతి-రీతి ఇలా చెప్పుకుంటూ పోతే రామాయణ, భారతాలలో అన్నీ ఉన్నాయి. అందుకే నేమో కన్యాశుల్కంలో గురజాడ అప్పారావు గారు **"వేదాలలో అన్నీ ఉన్నాయష'** అనిపించారు ఒక పాత్రతో.

ఈ గ్రంథ రచయిత ముందుగా సమాజాన్ని లోతుగా అధ్యయనం చేసి, ఆ సమాజంలో తాను ఒకడిగా తనకు తాను కొన్ని ప్రశ్నలు వేసుకొని వాటికి సమాధానాలు, పరిష్కారాల కోసం రామాయణాన్ని తన

కోణంలో చూస్తూ నేటి యువతకు, అదే విధంగా సంప్రదాయాన్ని హేళన చేసే వర్గానికి తగు విధమైన సమాధానాలను అందజేస్తూ వారిలో సనాతన భావజాలాన్ని గౌరవించే భావనలు కల్పించడానికి చేసిన ప్రయత్నము అనిదంపూర్వం.

రచయిత చేసిన ప్రయత్నాన్ని వక్కాణిస్తూ పోతే పీఠిక చాలా పెద్దది వుతుందినే భయంతో, రచయితకు పాఠకులకు మధ్య నా బోటివాడు పానకంలో పుడకలా అడ్డుపడకూడదు అనే విపేచనతో నా వ్యాసాన్ని ముగిస్తూ, మా అన్న గారి కలం నుండి ఇటువంటి పరిశోధనాత్మక గ్రంథాలు ఎక్కువ వెలువరించబడాలని, అవి తెలుగు భారతికి ఘంటాభరణములుగా శోభిల్లాలని కోరుకుంటూ

స్వస్తి

హరి వేంకట లక్ష్మీ ప్రసాదు బాబు, ఖమ్మం

## యువత జిజ్ఞాసకు సరి అయిన సమాధాన వేదిక



మహతి తేజశ్రీ, M.A.,

T.T.D. ధర్మ ప్రచార పరిషత్ ఆధ్యాత్మిక ఉపన్యాసకురాలు

"శ్రీరామ నామాలు శతకోటి ఒక్కొక్క పేరు బహుతీపి". "రామనామమే అంతటి మాధుర్యాన్ని కలిగి ఉంటే ఆ అమృత నామాంకితుడైన రాముని గాథ ఇంకెంత మధురమూ కదా!

సాహిత్యంలో రామాయణ మహా కావ్యం విస్తరించినట్లు మరే ఇతర కావ్యాలు విస్తరించ లేదనుటలో అతిశయోక్తి లేదు. అనేక కాలాలలో ఎన్నో రామాయణాలు కవుల చేతుల్లో రూపు దిద్దుకున్నాయి. అన్నిటిలోనూ రామ కథ ఒకటే అయినప్పటికీ ఆయా రామాయణ రచనా కాలాన్నిబట్టి, అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విభిన్న పార్శ్వాలలో రచన సాగింది. వాల్మీకి రామాయణం అన్ని యుగాలకు సరిపోయే కథ. అయినా బుద్ధిని బట్టి బావ గ్రహణ శక్తి కావున, అదే కథను వివిధ కోణాలలో తర్వాత కవులు అనువదించారు, అనుసరించారు.

జాతి జాగృతమైన సంతోష సమయంలో 'ఆనంద రామాయణం,' 'ఆధ్యాత్మ రామాయణా'లు ఆవిర్భవించాయి. "రామ చరిత మానస" రచన నాటికి సమాజంలోని అగమ్యగోచర పరిస్థితులకు సవాలుగా జాతిలో సమైక్య భావాన్ని నాటే దిశగా భక్తి ఉద్యమం ద్వారా ప్రేమ తత్వాన్ని నింపి యువతను కర్తవ్యోన్ముఖులను చేశారు తులసీదాసు. ఇలా ఒక్కో కాలంలో ఒక్కో పరిస్థితిని ఎదుర్కోవాటానికి, సమర్థించటానికి శతకోటిశ్లోక సమన్విత రామాయణ కథలు ప్రవిస్తరమయినాయి.

కానీ నేటి సమాజ పరిస్థితులు వేరు. ఆలోచనలు వేరు. ప్రతి విషయానికి ప్రయోగాత్మక నిరూపణ ఉంటేనే ప్రస్తుత సమాజం దానిని స్వీకరిస్తుంది. ఈ నేపథ్యంలో రామాయణ కావ్యాన్ని వక్రీకరించిన సందర్భాలూ లేకపోలేదు. అవాస్తవ గాథలనీ, కల్పిత కథలనీ విమర్శించిన సందర్భాలూ లేకపోలేదు. దీని వలన ఏదినమ్మాలో ఏది నమ్మవద్దో తెలియని అయోమయంలో యువత తల మునకలయ్యే పరిస్థితి నెలకొంటున్నది.

ఈ ప్రశ్నలకు సరైన జవాబులు, ఆ అనుమానాలకు సరైన నిరూపణ, మన కావ్యాలలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానానికి ఉన్న స్థానం, ఇలా అయోమయం లేని అద్భుత ఆధారాలతో పాటు అనిర్వచనీయానందాన్నిచ్చే డాక్టర్ శ్రీ హరి ఉమాకాంత్ రావు గారి అపూర్వ ఆధునిక ప్రయోగమే ఈ "రామాయణం - కొత్తకోణం"

ఇలాంటి కావ్యాలు ఉమాకాంత్ రావు గారు మరిన్ని రచించి యువతను జాగృత పరచాలనీ ఈ గ్రంథరాజము అక్షరామృతమై విరాజిల్లాలని నా ఆకాంక్ష.

మహతితేజశ్రీ, ఖమ్మం

Ph: 7661938945

శ్రీ విఘ్నేశ్వరాయ నమః

శ్రీ మాత్రే నమః

శ్రీసీతారామాయ నమః

శ్రీ హనుమతే నమః

## ముందు మాట

**జై శ్రీ రామ్!**

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరం |

ఆరుహ్యా కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్ ||

ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్ |

లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహామ్ ||

దక్షిణే లక్ష్మణోయస్య వామేచ జనకాత్మజా |

పురతో మారుతిర్యస్య తం వందే రఘునందనమ్ ||

రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే |

రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః ||

మనోజవం మారుతతుల్యవేగం

జితేంద్రియం బుద్ధిమతాంవరిష్టం !

వాతాత్మజం వానరయూథ ముఖ్యం

శ్రీరామదూతం శరణం ప్రపద్యే ||

శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే |

సహస్రనామ తత్తుల్యం రామ నామ వరాననే ||

వాల్మీకి మహర్షి సంస్కృతంలో రచించిన మహా కావ్యమే శ్రీమద్రామాయణము. దీని రచనకు ముందు ఇట్టి పద్య కావ్యము లేనందున ఇది 'ఆది కావ్యం' అని కీర్తింప బడింది. శ్రీ రాముని పుణ్య కథను తెలిపే ఈ పుణ్య కావ్యము ఇప్పటికీ 4508 సంవత్సరాల క్రితము వాల్మీకి మహర్షిచే వ్రాయబడినది అని చరిత్ర కారుల భావన. అయితే ఈ కావ్యము కలియుగము కంటే ముందు, షుమారు 7000- 11000 వేల సంవత్సరాల మధ్యకాలములో రచింప బడిందని కొందరు శాస్త్రవేత్తల అభిప్రాయము.

శ్రీరాముడు రాజ్యపాలన చేస్తున్న కాలములో తాను ఈ రచన చేసినట్లు, లవకుశులకు నేర్పించి, తన ముందు గానము చేయించినట్లు వాల్మీకి మహర్షి పేర్కొని ఉండడము చేత ఈ కావ్యము అప్పటి నుండి తర తరాలుగా గాన రూపములో కొనసాగి, ఆ తరువాత గ్రంథస్థము అయి ఉండవచ్చని మరికొందరి అభిప్రాయము. సామాన్యముగా రామాయణము త్రేతా యుగంలో కొన్ని లక్షల సంవత్సరాల క్రితము జరిగిందనే అభిప్రాయము ఉంది. ఈ కాల ప్రమాణము గురించి ఏకాభిప్రాయము లేకపోవడము వల్ల ఈ రచన ఎప్పుడు జరిగిందనే మీమాంస కొనసాగుతూనే ఉన్నది.

రామాయణము, మహాభారతము రెండూ మనకు లభ్యము అవుతున్న ఇతిహాస గ్రంధములలో తలమానికములు. అయితే మహాభారతమునకు ఇతిహాసముగా పేరు వచ్చింది కానీ కావ్యముగా రాలేదు. అదే రామాయణమునకు ఇతిహాసము గానూ, కావ్యముగానూ పేరు వచ్చింది. ఆది కావ్యముగా రామాయణము ప్రాశస్త్యము పొందినది.

ఈ పుణ్య కావ్యము అద్భుతమైన కవి వర్ణనా ప్రతిభతో అనుష్టుప్ ఛందస్సులో సాగుతుంది. దీనిలో ప్రతి శ్లోకము నాలుగు పాదములు కలిగి ఉంటుంది. ప్రతి పాదములో 32 అక్షరాలు ఉంటాయి. ఈ ఛందస్సును సాధారణముగా పద్య రచనలో ఉపయోగిస్తారు. ఇందులో మొత్తము ఆరు కాండలు ఉన్నాయి. బాల కాండ, అయోధ్యా కాండము , అరణ్య కాండము , కిష్కిందా కాండము , సుందర కాండము , యుద్ధ కాండము.

ఉత్తర కాండము అనే మరో కాండము తానే వ్రాసినట్లు మహర్షి పేర్కొన్నారు. కానీ ఆ కాండము ఆయన వ్రాయలేదనీ, ఆయన వ్రాసినట్లు ఎవరో తమ స్వప్రయోజనము కోసము ప్రక్షిప్తము చేశారనీ కొందరి అభిప్రాయము. ఉత్తర కాండములో శ్రీరాముడి పాలన, సీతా పరిత్యాగము , లవ కుశుల జననము , రాజ్య విస్తరణ, శ్రీరాముని అవతార సమాప్తి తెలప బడ్డాయి.

రామాయణములో మనకు మొత్తము 24000 శ్లోకాలు కనబడతాయి. ప్రతి వెయ్యి శ్లోకాల యొక్క మొదటి శ్లోకము ఒక్కొక్క గాయత్రి మంత్రాక్షరముతో మొదలు అవుతుంది. గాయత్రి మంత్రములో ఉన్న 24 బీజాక్షరములతో మహర్షి ఈ రచన చేశారు కాబట్టి ఇది గాయత్రీ రూపము అంటారు.

వాల్మీకి రామాయణముతో పాటు అనేక వందల (షుమారు వెయ్యికి పైగా) రామాయణములు వివిద ఇతివృత్తములతో వ్రాయబడ్డాయి. ఇందులో భారత దేశములోని అనేక భాషలతో పాటు, కొన్ని విదేశీ భాషలలోనూ వ్రాయబడ్డాయి. ఈ రచనలు చేసిన వారిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారు. వీటి అన్నిటిలో తులసీదాస్, మొల్ల, భాస్కరుడు వ్రాసిన కావ్యములు ప్రముఖముగా ప్రచారములో ఉన్నాయి. హిందూ మతములోనే కాకుండా జైన, బౌద్ధ మొదలైన ఇతర మతములలోనూ రామాయణము వ్రాయబడ్డది. అన్నిటిలో మూల కధ ఒకటే అయినా, కథా గమనములో, ఇతివృత్తములో కొన్ని భేదములు ఉన్నాయి.

ఏ పూర్వ జన్మ పుణ్యమో, శ్రీమాత, నా తల్లి తండ్రులు, గురువు శ్రీ శ్రీ పరమహంస యోగానంద గారి ఆశీర్వాదము వల్లనో వాల్మీకి మహర్షి వ్రాసిన శ్రీమద్రామాయణము, ఇతర ప్రసిద్ధ రామాయణములు సంపూర్ణముగా చదివే భాగ్యము ఆ శ్రీరామచంద్రుడు, సీతా అమ్మవారు, ఆంజనేయ స్వామి నాకు ప్రసాదించారు.

వాల్మీకి మహర్షి వ్రాసిన ఈ కావ్యము సంస్కృతంలో ఉన్నది. దీనిని తెలుగులో అనువదించి పుస్తక రూపములో కొందరు తీసుకుని వచ్చారు. ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్( free gurukul . org ) వారి వాల్మీకి సంపూర్ణ రామాయణం 1,2 భాగాలలో ప్రతి శ్లోకము, దాని అర్ధము కూడా ఇవ్వబడ్డాయి. ఈ

బృహత్తర గ్రంథము నుండి చాలా వరకు కథాంశం సంకలనం చేయడమైనది. www.daarakadeeshvastu.com వారు అనేక దైవిక సంబంధ పుస్తకాలను వారి వెబ్ సైటు లో ఉంచారు. వారికి, గురుకుల్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతాభి వందనలు. అయితే ఇది చాలా సుదీర్ఘముగా ఉంటుంది. ముఖ్యంగా గీత ప్రెస్ వారి వాల్మీకి రామాయణ ముద్రణలు కూడా చాలా ఉపయుక్తముగా ఉన్నాయి. అలాగే మాన్యులు శ్రీ యం. వి. సుబ్రమణ్యం గారు వ్రాసిన సంపూర్ణ వాల్మీకి రామాయణం వచనం ( మోహన్ పబ్లికేషన్స్ వారి ప్రచురణ) కూడా చాలా ఉపయుక్తమైన గ్రంథం.

ప్రవచన చక్రవర్తి, మాన్యులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారు రామాయణముపై ప్రవచనములు చేసారు. వారు చేసిన ప్రవచనముల ఆధారముగా శ్రీ పురిఘుళ్ళ సత్యానంద శర్మ గారిచే గ్రంధీకరించబడిన 'శ్రీమద్రామాయణము' ఎమెస్కో వారిచే 2013 లో ముద్రించ బడింది. బ్రహ్మశ్రీ మాన్యులు కీ. శే. బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి గారిచే వ్రాయబడ్డ 'రామాయణ రహస్య దర్శిని' కూడా చాలా ఉపయుక్తమైన గ్రంథము.

ఆంధ్ర వాల్మీకిగా ప్రసిద్ధి చెందిన కవి సార్వభౌమ బ్రహ్మశ్రీ వావికొలను సుబ్బారావు గారు (వాసుదాసు) వ్రాసిన శ్రీమదాంధ్ర వాల్మీకి రామాయణం-మందర మకరందం, ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ శ్రీ వనం జ్వాలా నరసింహారావు గారిచే వ్యాఖ్యానించబడిన గ్రంథము. ఇది అద్భుతంగా రామాయణ గాథను ఆధునిక శైలిలో వివరిస్తుంది.

బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు 'సంపూర్ణ శ్రీమద్ వాల్మీకి రామాయణం' అనే పేరుతో రామాయణముపై ప్రవచనములు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు యూట్యూబ్‌లో అందుబాటులో ఉన్నాయి.

ప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త, ఋషిపీఠం పత్రిక సంపాదకులు, సామవేదం షణ్ముఖ శర్మ గారు రామాయణముపై అద్భుత ప్రవచనములు చేసారు. అవి భక్తి టివి చానెల్ లో ప్రసారము చేయబడ్డాయి. యుట్యూబు లోనూ వారి ప్రవచనములు లభ్యము అవుతున్నాయి. ఇంకా అనేక మంది ప్రముఖులు రామాయణమును గ్రంథస్థము చేసి తరించారు.

రామాయణములో చాలా విషయములు మరల మరలా వస్తుంటాయి (రిపీట్). వాల్మీకి మహర్షి కవి అవడం చేత ఆయన రచనలో వర్ణనలు ఎక్కువగా కనబడతాయి. అందువల్ల పైన చెప్పిన ఈ కావ్యము యొక్క గ్రంథముల నిడివి చాలా ఎక్కువగా ఉంటుంది.

ఈ తరము, ముఖ్యంగా యువతరము వారికి ఇంత సుదీర్ఘ కావ్యము చదవడానికి తగినంత సమయము, ఓపికా ఉండడము లేదు. అందువల్ల మూల రామాయణములోని శ్లోకములను అవసరమైన చోట ప్రస్తావిస్తూ, వర్ణనలను అవసరము మేర తగ్గించి (ప్రాధాన్యత తగ్గకుండా) ఇవ్వగలిగితే యువ చదువరుల సంఖ్య పెరుగుతుందనే భావనతో ఈ రామాయణ గ్రంథాన్ని తీసుకురావడము జరిగింది.

ఎన్ని సార్లు చెప్పుకున్నా, విన్నా, చదివినా తనివి తీరని ఈ పుణ్య చరిత్రను ఈ నాటి యువతరానికి కొంత సులభంగా శాస్త్రీయతను జోడించి వ్రాయడము సాహసమే!

ఈ పుస్తకములో రెండు విభాగాలు ఉన్నాయి. మొదటిది వాల్మీకి రామాయణములోని మూల కథను సులభతరమైన, సరళమైన తెలుగు వచనములో ఆరు కాండములను విడివిడిగా ఇవ్వడము జరిగింది. ఈ కావ్యము భక్తితో చదవడముతో పాటు, మనకు అందుబాటులో ఉన్న ఆధునిక సమాచారము సహాయముతో మహర్షి చెప్పిన విషయాలు ఇప్పటి భౌగోళిక పరిస్థితులు, శాస్త్రీయ విజ్ఞానము ప్రకారము ఏ విధముగా సరిపోతున్నాయి, వాస్తవములు ఏమిటి అనే కొంత సునిశిత పరిశీలన చేశాను. నాకు కొన్ని వర్ణనలు, గణిత ఆధారిత సంఖ్యలు, ఇప్పటి భౌగోళిక మాప్ లతో చాలా వరకు సరిపోయినా, కొన్ని చోట్ల తేడాలు కనిపించాయి. వాటిని ఇంకా విస్తృత ప్రాతిపదకన పరిశీలించాల్సి ఉంది. ఆ దిశగా ఇంకా చాలా పరిశోధనలు జరుగుతున్నాయి.

ఇక ఈ నాటి యువత ఈ పవిత్ర గ్రంథములను చదివినప్పుడు వారికి కొన్ని సందేహములు వస్తుంటాయి. వారు పురాణములను, ఇతిహాసముల ఇతివృత్తములను కేవలము కథలుగా చూస్తారు. అన్ని విషయములను వారు శాస్త్రీయ దృక్కోణముతో పరిశీలిస్తారు. అందువల్ల వారికి శాస్త్రీయ పరముగా

సమాధానములు ఇచ్చినట్లయితే, వారు ఈ అపురూప గ్రంథములు, సనాతన సాహిత్యము యెడల ఆకర్షితులవడమే కాకుండా మన సనాతన ధర్మము లోని విలువలను గుర్తించగలుగుతారు.

ఈ కారణము చేత మూల గ్రంథముతో పాటు రెండవ భాగము 'రామాయణం – కొత్తకోణం' అనే పేరుతో రచించడము జరిగింది. ఇందులో యువతకు సాధారణంగా వచ్చే సందేహములకు సమాధానములు, శాస్త్ర పరిశీలన చేసిన అనేక మంది ఋషి సమానులు, మహనీయులు, పండితులు, శాస్త్రజ్ఞులు, సామాజిక వేత్తలు పరిశోధకుల అభిప్రాయములను, గ్రంథములను, వివిధ మాధ్యమముల ద్వారా లభించిన సమాచారమును పరిగణనలోకి తీసుకుని సందర్భానుసారము ఇవ్వడం జరిగింది. ఇందులో కొన్ని సంకలనములు ఉన్నాయి. ఆయా రచయితల పేర్లు, వివరములు లభ్యము అయినంత వరకు ఇచ్చాను. లభ్యత లేని కారణముగా, ఇవ్వలేని వారు పెద్ద మనస్సుతో మన్నించమని కోరుతున్నాను.

ఆయా గ్రంథ రచయితలకు, వ్యాఖ్యాతలకు , రచయితలకు నా హృదయ పూర్వక నమస్సుమాంజలులు. ముఖ్యంగా శ్రీమతి సరోజ బాల గారికి నా ప్రత్యేక కృతజ్ఞతా పూర్వక నమస్సులు. పాఠకులు ఈ రెండవ భాగము తప్పక చదవ గలరు. అందువల్ల నేను ఈ పుస్తకము వ్రాయడానికి భగవదనుగ్రహముగా వచ్చిన ప్రేరణ సద్వినియోగము అయినట్లు అవుతుంది. కొన్ని చోట్ల మనకు మహర్షి చెప్పిన విషయములు (ముఖ్యముగా సంఖ్యలు, కాలమానము) అతిశయోక్తులుగా కనబడతాయి. మహర్షి, ఆది కవి కాబట్టి, ఆయన కొన్ని విషయాలను వర్ణనాత్మకముగా ఇచ్చారు. ఆ విషయములను యథాతథముగా కాక, సూక్ష్మముగా అధ్యయనము చేసి మహర్షి ఏమి చెప్పదలచుకున్నారనే విషయము పరిశీలించి వాటిలోని వాస్తవ అర్థములను గ్రహించాల్సి ఉంటుంది.

ఈ మహాద్భుత కావ్యమును ఇప్పటి యువతరానికి అందించాలనే ఉద్దేశ్యము, సంకల్పము శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్ర ప్రభువుది, ఆంజనేయ స్వామిది. నేను నిమిత్త మాత్రుడను.

*"కావ్యం రామాయణ కృత్స్నం సీతాయశ్చరితం*

*పౌలస్త్య వధ మిత్యేవ చకార చరిత వ్రతః" అని అన్నాడు వాల్మీకి మహర్షి.*

అయనము అంటే కదలిక, ప్రయాణము అని అర్థము. అంటే ఒక మానవుడు తన జీవిత కాలములో కదిలిన ఘటనలే అతని చరిత్ర అవుతుంది. శ్రీరాముని జీవిత ప్రయాణమే శ్రీరామాయణము. అసలు ఇది సీతా ఆయనము అని మహర్షి పేర్కొన్నారు.

ఈ మహా కావ్యములో మహర్షి, మానవులు ఆచరించాల్సిన అనేక ధర్మములు, అనగా తండ్రి, తల్లి, కొడుకు, భార్య, భర్త, సోదరుడు, సోదరి, వదిన, యజమాని, సేవకుడు, మిత్రుడు, భృత్యుడు, శత్రువు, రాజు, మంత్రి, కుల గురువు, శిష్యుడు, ప్రజలు ఎలా ఆచరించాలో చెప్పారు. ఈ కావ్యమును కొందరు కేవలము ఒక కథగానూ, తత్వ శాస్త్రమును ప్రభోధించే గ్రంథముగా చూస్తారు.

కానీ మహర్షి ఇందులో రాజనీతి, వైదిక క్రియలు, అనుష్టానము, యుద్ధ నీతి, దౌత్య నీతి, కఠిన సమయములలో నిర్ణయము తీసుకోవడము, సమయ పాలన, వాక్శుద్ధి, మాట విలువ, మాటలాడే విధానము, ధర్మ, అధర్మ ఆచరణ ఫలితములు, కుటుంబ విలువలు సునిశితముగా చెప్పారు.

ఈ కావ్యము ద్వారా కర్మ, భక్తి, జ్ఞానములు మూడూ మానవాళికి కలగాలని మహర్షి ఆకాక్షి0చారు. రామాయణము చదివిన వారు ఇందులో ఉన్న ధర్మ సూక్ష్మములు గ్రహించి, రాముని వలె జీవించి బ్రహ్మ సాయుజ్యము పొందగలరని మహర్షి ఆకాక్షించారు. అందుకే ఆయన

*"రామో విగ్రహవాన్ ధర్మః సాధుః సత్యపరాక్రమః ।*

***రాజా సర్వస్యలోకస్య దేవానాం మఘవానివ II*** అని పేర్కొన్నారు.

(అరణ్య కాండ 37 వ సర్గ 13 వ శ్లోకం)

రామాయణంలో ఈ వాక్యాలు అన్నది ఎవరో కాదు! రాక్షసుడైన మారీచుడు. శ్రీరాముడు వేసే ప్రతి అడుగులోనూ ధర్మస్వరూపం ప్రతిబింబిస్తూనే ఉంటుంది. తాటకా సంహార సమయంలో "స్త్రీని చంపడం ఎంతవరకూ ధర్మం" అనే సంశయము శ్రీరామునికి కలిగినప్పుడు

***నృశంస మనృశంసం వా ప్రజారక్షణ కారణాత్!***

***పాతకం వా సదోషం వా కర్తవ్యం రాక్షతా సతా || ( బాలకాండ 25 వ సర్గ 18 వ శ్లోకం )***

"ధర్మరక్షణ దీక్షతో ప్రజారక్షణ చూడవలసిన క్షత్రియుడు, ధర్మసంరక్షణ కోసం పాపమని కానీ, క్రూరమని కానీ, అధర్మమని కానీ ఆలోచించకుండా ధర్మాన్ని కాపాడాలి. ఇది పాపరహితమైన సనాతన ధర్మం" అని బోధించాడు విశ్వామిత్రుడు. సంశయాన్ని వదిలి తాటకను సంహరించాడు శ్రీరాముడు. ఇలా రాముడు అనేక సందర్భాలలో ధర్మం అంటే ఏమిటో చెప్పి, తాను ఆచరించి చూపాడు.

***'రమయతే ఇతి రామః, రమంతే యోగినః అస్మిన్నితి రామః ,'యోగినామంతః రమత ఇతి రామః'*** అను వివిధ వ్యుత్పత్తులతో శ్రీరామ స్వరూపము గాయత్రీ మంత్ర ప్రతిపాద్యమైన భగవత్ స్వరూపంగా చెప్పబడింది.

స్కంద పురాణములో ఉత్తరఖండము యందు నారద సంపత్కుమార సంవాదములో కాలపాను కీర్తనము అనే ప్రథమ అధ్యాయములో శ్రీమద్రామాయణము యొక్క మహాత్యము వర్ణింప బడింది.

పూర్వ కాలములో ఋషులు సూతమహామునితో మాట్లాడుతూ నారదుడు అంతకు పూర్వము సంపత్కుమారునికి చెప్పిన రాబోవు కలికాలము యొక్క అనర్ధములు, వాటినుంచి తరుణోపాయము గురించి అడిగారు. వారు చెప్పిన కలియుగ అనర్ధములు ఒక సారి పరిశీలిద్దాము.

కలియుగములో వైదిక ధర్మములు నిరాదరణకు గురి అవుతాయి. నాస్తికత్వము పెరుగుతుంది. ప్రజలు కామాతురులు అవుతారు. పొట్టివారు. లోభత్వము కలవారు. వారు ధర్మమును , భగవంతుని ఆశ్రయింపక తమలో తాము ఒకరిపై ఒకరు ఆధార పడతారు. మనుషులు అల్పాయుష్కులు. అధిక సంతానము కలవారు. స్త్రీలు తమ శరీర సౌందర్య పోషణకు ప్రాధాన్యము ఇస్తారు. తాము స్వంతముగా ధనము సంపాదించాలని చూస్తారు. కొందరిలో నైతిక ప్రవర్తన లోపిస్తుంది. సంస్కారము తగ్గుతుంది.

సన్యాసులు కూడా బంధు మిత్రుల సంభందములలో చిక్కు కుంటారు. సుఖ జీవనమునకు శిష్యులపై ఆధార పడతారు. అనేక మంది గురువులుగా చెలామణి అవుతారు. కొన్ని పీఠములు, ఆశ్రమములు వ్యాపార ధోరణిని అవలంబిస్తాయి. ప్రచార సాధనముల ద్వారా అనేక మంది ధన సంపాదన ధ్యేయముగా అసత్యములు ప్రచారము చేసి, ప్రజలను తప్పుదోవ పట్టిస్తారు. పదవుల కోసము , కీర్తి కోసము అనైతిక

రాజకీయ నాయకుల ప్రాపకము కోసము ప్రాకులాడుతారు. బ్రాహ్మణులు నాస్తికులతో తిరుగుతారు. సనాతన ధర్మమును విమర్శించడము సాధారణము అవుతుంది. క్రొత్త క్రొత్త ధ్యాన కేంద్రములు వెలుస్తాయి. ఇవి సనాతన ధర్మమును ప్రక్కన పెట్టి నూతన పద్ధతులంటూ వ్యాపారమే పరమావధిగా ఆధ్యాత్మిక మార్గములు నమ్మకము ఉన్నవారిని ప్రక్క దోవ పట్టిస్తారు. శ్రేష్ట మైన బ్రాహ్మణ కుటుంబములో పుట్టిన వారు కూడా శిఖ, యజ్ఞోపవీతము త్యజిస్తారు. నాస్తిక వాదన చేస్తారు. ఇది కలియుగ లక్షణ విజృంభణకు సంకేతము.

రాక్షసులు కలియుగములో బ్రాహ్మణ కుటుంబములలో జన్మిస్తారు. భగవంతుని సేవించే విధానములో పరస్పర విరోధ పద్ధతులు పాటిస్తారు. బ్రాహ్మణులు స్నానము, సంధ్యావందనము , అనుష్టానము , దైవ పూజలను మానివేస్తారు. కలియుగములో బ్రాహ్మణులు చొక్కాలు,తల పాగాలు ధరిస్తారు. వర్ణ సంకరణము జరుగుతుంది. (ఇక్కడ బ్రాహ్మణుడు అంటే బ్రాహ్మణ కులములో పుట్టినవాడు కాదు. బ్రాహ్మణ ధర్మములు పాటించేవాడు)

ఇవే విషయాలు కొన్ని వేల సంవత్సరాల తరువాత మరలా ద్వాపర యుగములో, మహా భారతములో వ్యాస మహర్షి జనమేజయుడికి కలియుగ లక్షణములుగా ఇంకా వివరముగా చెప్పాడు. ఈ రెండు వివరణలు వేల సంవత్సరముల అంతర్యము ఉన్నా ఒకే లాగున ఉండడము విశేషము. అంటే కొన్ని వేల సంవత్సరాల క్రితమే ఋషులు రాబోయే కలియుగములో మానవుల ప్రవర్తన, లక్షణములు ఖచ్చితముగా చెప్పారు. అవి ఇప్పుడు సరిపోవడము మనము చూస్తూ ఉన్నాము.

రామాయణము పారాయణ చేస్తే ఈ కలియుగములో కలిగే పాపముల నుండి బయట పడ వచ్చని, గోహత్యా పాతకము వంటి ఘోర పాపములు, పాపులతో సాంగత్యము వల్ల కలిగే నష్టాలు, పూర్వ జన్మ పాపములు నశిస్తాయని సూతుడు ఋషులకు వివరించాడు. అందుకు ఉదాహరణగా ఆయన గౌతమ మునిని అవమానించిన సోమ దత్తుడు ( ఇతని పేరు సదాసుడు అని కూడా ఉంది) అనే బ్రాహ్మణుడు శివుని శాపము వలన రాక్షస రూపము పొంది, గర్గ మహాముని ద్వారా రామాయణ కావ్య పారాయణము

విని తన శాప విమోచనము పొందాడు అని చెప్పాడు. ఇలాగే సుమతి, ఉత్తంకుడు కూడా తమ పాపముల నుండి రామాయణ పారాయణము వల్ల విముక్తి పొందారు అని చెప్పబడింది. పారాయణ చేసిన వారికి అగ్ని బాధలు, చోర బాధలు, ఋణ బాధలు పోతాయి. వారి వంశము వారు ఏడు తరముల వరకు తరిస్తారని సూతుడు పలికాడు.

పూర్వ జన్మలో చేసిన పాపముల నుండి విముక్తుడు అయిన వాడు, కొంత పుణ్యము చేసుకున్న వాడికే రామాయణము యెడల ఆసక్తి కలుగుతుందని సూతుడు చెప్పాడు. రామాయణ పారాయణము వల్ల జనన మరణ చక్రము నుండి విముక్తి కలిగి ముక్తి కలుగుతుందని ఆయన ఋషులకు చెప్పాడు. రామాయణము ఉన్న గృహములోకి దుష్టులు వచ్చినా వారి పాపము నశిస్తుందని సూతుడు చెప్పాడు.

రామాయణ పారాయణ చేసిన వాడు యజ్ఞములు, యాగములు, తీర్థ యాత్రలు చేయవలసిన అవసరము ఉండదని సూతుడు ఋషులకు చెప్పాడు. కనీసము శ్రీమద్రామాయణము లోని ఒక్క శ్లోకము చదివినా, శ్రీరామ నామము జపించినా, సర్వ శుభములు పొందగలరని, సమస్త సంపదలు కలుగగలవని సూతుని ఉవాచ!

ఈ గ్రంథమును వ్రాయడానికి నాకు సహాయ సహకారములు అందించిన నా కుమారుడు హరి అనీష్, సూచనలు ఇచ్చిన హరి ప్రసాద్ బాబుకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను.

ఈ గ్రంథమును సహృదయులైన పాఠక మహాశయులు ఆదరిస్తారని విశ్వసిస్తున్నాను. గ్రంథ రచనలో ఏవైనా దోషములు ఉన్నట్లయిన, అవి నా పరముగా వచ్చినట్లు భావించవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీమాత పాదధూళి రేణువు

డా. హరి ఉమాకాంత రావు

హైదరాబాద్

ఓం విఘ్నేశ్వరాయ నమః

ఓం శ్రీమాత్రే

జై శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీరామ్- జై హనుమాన్

# రామాయణం – కొత్త కోణం

**(ఆధునిక శాస్త్రీయ సమాచారం- సందేహాలు-సమాధానాలు)**

## 1వ అధ్యాయము - ఈ రచన ఎందుకు ?

ఈ '***రామాయణం – కొత్తకోణం- శాస్త్రీయ ఆధారాల సంకలనం***' అనే పుస్తకాన్ని, వాల్మీకి మహర్షి శ్రీమద్రామాయణంలో చెప్పిన విషయాలను, ఆధునిక శాస్త్ర, సాంకేతిక సమాచారాలను, అనేక మంది పరిశోధకులు, వ్యాఖ్యాతలు, రచయితలు వ్రాసిన విషయాలను, వివిధ మాధ్యమాల ద్వారా లభించిన విషయాలను సంకలనం చేసి వ్రాయడం జరిగింది.

సాధారణంగా రామాయణం గురించి సందేహాలు కలిగే వారికి, ముఖ్యంగా ఆధునిక యువతకు వాటికి సమాధానాలు ఇచ్చి, వారిని రామాయణానికి దగ్గర చేయడమే ఈ రచన యొక్క ఉద్దేశ్యం. రామాయణం చదివితే ఆధునిక సమాజంలో ఎదురవుతున్న సవాళ్ళకు సమాధానాలు దొరకడమే కాకుండా సంస్కారం అబ్బుతుంది.

ఈ సంస్కారం పిల్లలకు నేర్పడంలో ఈ నాటి కొందరు తల్లితండ్రులు ఇబ్బంది పడుతున్నారు. పిల్లలకు చిన్నతనంలో రామాయణం, మహాభారతం, భగవద్గీత వంటి మన పుణ్య గ్రంథాలను వారికి అర్థం అయ్యే విధంగా చెబితే ఎంతో ఉపయోగం ఉంటుంది.

పిల్లల మాట దేవుడెరుగు! ఈ మధ్య కాలంలో కొంతమంది పెద్దలలో కూడా సంస్కారం కరువు అవుతున్నది. కుటుంబ వ్యవస్థ దెబ్బతిన్నది. వివాహాది శుభకార్యాలు మొక్కుబడిగా సాగి పటాటోపం ప్రదర్శించడానికి వేదికలు అవుతున్నాయి. యువతలో విపరీత పోకడలు వస్తున్నాయి. సనాతన ధర్మం సమాజ శ్రేయస్సు కోసం ఏర్పరిచిన కట్టుబాట్లు, ధర్మాలు, పద్ధతులు పెడదారిన పడుతున్నాయి.

డబ్బు సంపాదన, విలాసవంతమైన జీవిత విధానమే అందరి లక్ష్యంగా మారుతున్నది. ఈ దేశం యొక్క బలం సనాతన ధర్మం పై ఆధారపడి ఉందని గ్రహించి, దానిని దెబ్బ కొట్టి, నాశనం చేస్తే కానీ, దీనిని తమ చెప్పు చేతులలోకి తీసుకు రావడం కుదరదనే కుతంత్రం, కుట్ర, విష పన్నాగంతో వందల సంవత్సరాలు మనను పాలించిన పాశ్చాత్య, ఎడారి శక్తులు మన దేశంలో కుల వ్యవస్థను తీసుకువచ్చి,

సమాజాన్ని కులాల వారీగా, మతాల వారీగా విభజించి, ఒకరిపై ఒకరికి ద్వేష భావాలు రగిలించడంలో కృత్యకృత్యులయ్యారు. ఇందుకు వాల్మీకి రామయాణంకు ప్రక్షిప్తం చేయబడ్డట్లుగా చెబుతున్న 'ఉత్తర కాండ' లోని శంబూక వధ ఒక ఉదాహరణ. ఇది సమాజంలోని కొందరిని ఉసికొల్పడానికి బాగా ఉపయోగపడింది.

బ్రిటిష్ చరిత్రకారుడు, కవి, రాజకీయ వేత్త అయిన లార్డ్ మెకాలే 1835లో బ్రిటిష్ పార్లమెంటులో భారతదేశం గురించి ఈ క్రింది విధంగా మాట్లాడాడు.

చిత్రం- మెకాలే బ్రిటిష్ పార్లమెంటులో 2 ఫిబ్రవరి 1835లో మాట్లాడిన మాటలు (చూ- Annexure 1)

"నేను భారతదేశం అంతటా ప్రయాణించాను. అక్కడ ఒక బిచ్చగాడు, ఒక దొంగ అయిన ఒక వ్యక్తిని నేను చూడలేదు. ఈ దేశంలో నేను చూసిన అలాంటి సంపద, అటువంటి అధిక నైతిక విలువలు, అటువంటి శక్తి ఉన్న ప్రజలు కల ఈ దేశం యొక్క వెన్నెముక అయిన దాని ఆధ్యాత్మిక మరియు సంస్కృతిని విచ్ఛిన్నం చేయకపోతే మనం ఎప్పుడైనా ఆ దేశాన్ని జయించగలమని నేను అనుకోను. అందువల్ల ఈ దేశం యొక్క సనాతన, పురాతన వారసత్వమును తొలగించి ఆ స్థానములో ఆంగ్లమును ప్రవేశపెడితే, అప్పుడు వారు విదేశీ మరియు ఆంగ్ల భాష (ఇంగ్లీష్) అంతా మంచిదని మరియు వారి భాషల కంటే గొప్పదని అనుకొని ,వారు తమ ఆత్మగౌరవాన్ని, వారి స్థానిక స్వీయ-సంస్కృతిని కోల్పోతారు. అప్పుడు వారు మనం కోరుకున్నవిధంగా మన నిజమైన ఆధిపత్యం క్రిందికి వస్తారు" అని అన్నాడు. (Ref: The Hindu news paper- An ode to English- Macaulay had the foresight to make English the real common language of this country-Updated - September 23, 2016 03:05 am IST)

ఇది ఆ తరువాత అంచెల వారీగా మన దేశంలో అమలు చేయబడి, విజయం సాధించింది- (source : Destruction of the Indian Education System By Sri Ravikumar-IITM)

పై కారణాల వల్ల, ముందుగా పెద్దలు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గ్రంథాలను చదివి, ఒక అవగాహన ఏర్పరుచుకుని, పిల్లలకు వచ్చే సందేహాలకు తగిన రీతిలో సమాధానాలు చెప్పడానికి

సమాయత్తం కావాలి. మహర్షులు అందించిన సందేశాలు మనకు రామాయణాది గ్రంథాలలో కనబడతాయి. వీటిని కథాపరంగా కాలక్షేపం కోసమో, వినోదం కోసమో కాకుండా, సమాజం కోసం అవి అందించిన మహనీయులు పడ్డ తపన, తపస్సు అర్థం చేసుకోవాలి.

ఆ దిశగా, మనకు ఉన్న గ్రంథాలలో రామాయణమును తలమానికంగా భావించవచ్చు! ఈ గ్రంథ రాజం ఇప్పటికే చాలా మంది మహనీయుల ద్వారా సమాజానికి అందించబడ్డది. అయితే ఇప్పటికి అందుబాటులో ఉన్న ఆధునిక వేదికల ద్వారా లభ్యం అవుతున్న వివిధ సమాచారాలను సేకరించి ఆసక్తి ఉన్న వారికి, ముఖ్యంగా యువతకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ రచనకు ఉపక్రమించాను. అవసరం, లభ్యత మేరకు, లభించిన సమాచారానికి సంభంధించిన ఆధారాలు సమర్పించడం జరిగింది.

ఎప్పుడో, ఎన్నో వేల సంవత్సరాల క్రితం ఈ భూమి మీద నడయాడి ధర్మం అంటే ఏమిటో చెప్పి, దాన్ని తాను ఆచరించి, ఒక రాజుగా తన పాలనలో ప్రజలను ఆ ధర్మం ప్రకారం పాలించి చూపిన ధర్మమూర్తి శ్రీరామచంద్ర మూర్తి పుణ్య చరిత్రనే శ్రీమద్రామాయణముగా ప్రసిద్ధి గాంచింది.

కేవలం కొన్ని వందల సంవత్సరాల క్రితం జీవించిన వారు కాల గర్భంలో కలిసి పోయారు. కొన్ని శతాబ్దాల క్రితం జీవించిన కొద్ది మంది మహాపురుషుల యొక్క జ్ఞాపకాలు మాత్రమే ఇప్పటివరకు కొనసాగాయి. కొనసాగుతున్నాయి. కేవలం ఒక తరం వరకే అంటే తాత, అమ్మమ్మ, నాయనమ్మల వరకే వివరాలు మనకు తెలుసు. మన ముత్తాతలు, తాతమ్మల గురించి సరిగా తెలియదు. వారి జ్ఞాపకాలూ కాల కనుమరుగై పోయాయి. మనకు వాటిని పదిలంగా జాగ్రత్త పరిచి, చూసుకునే ఆలోచనా, తీరికా, కృతజ్ఞతా రాను రాను ఉండడము లేదు. మనుషులు గతించగానే, వారి జ్ఞాపకాలూ, చిహ్నాలూ ఉంచుకోవడానికి కూడా కొందరు ఆధునికులు ఇష్టపడడం లేదు. అందుకు కావాలసిన శ్రద్ధ చూపడంలేదు.

అలాంటిది ఎన్నో వేల (లక్షలు అని కొందరి అభిప్రాయం- దీనిపై యుగాలు 13 వ అధ్యాయంలో పూర్తి వివరాలు ఇవ్వనైనది) సంవత్సరాల క్రితం ఈ భూమిపై చరించిన శ్రీరామచంద్రమూర్తి గురించి ఇప్పటికీ మన దేశంతో పాటు, అనేక దేశాలలో చెప్పుకుంటున్నారంటే ఆయన గొప్పదనం ఎంతటిదో అర్థం అవుతుంది.

శ్రీరామచంద్రమూర్తి తాను భగవంతుడునని ఎక్కడా చెప్పలేదు. తాను మానవుడునని మాత్రమే ఆయన పేర్కొన్నాడు. యుద్ధం అయినాక, ఆయన వద్దకు వచ్చిన దేవతలు "శ్రీరామా! నీవెవరో నీకు తెలుసా?" అని అడిగారు. అందుకు ఆయన ఇలా అన్నాడు. "దశరథ కుమారుడగు నేను శ్రీరాముడను, మనుష్యుడను అనియే అనుకుంటున్నాను. నేను ఎవరినో, ఎందుకు వచ్చానో ఆ వివరాలు అన్నీ భగవంతుడగు బ్రహ్మదేవుడు చెప్పవలయును" అని అన్నాడు.

ఆయన మానవుడుగానే పుట్టి, చరించి, ధర్మ౦ ఆచరించి సమాజంలో మానవుడు ఎలా ఉండాలో తాను ఆచరించి చూపాడు. అందువలనే ప్రజలచే ఇన్ని వేల సంవత్సరాలు అయినా ఆయన దేవుడిగా పూజలు అందుకు౦టున్నాడు.

శ్రీరాముడు, సీతా లక్ష్మణ, హనుమంతుల దేవాలయం, పూజలు లేని గ్రామాలు భారత దేశంలో అరుదు. ఆయన గ్రామ గ్రామానా, వాడ వాడలా పూజలు అందుకుంటున్నాడు. ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాడు. రోజులో ఏదో ఒక సందర్భంలో 'రామ' అని పలుకని హిందువు/ సనాతనుడు ఉండడంటే అతిశయోక్తి కాదు.

అయితే రామాయణం, మహా భారతం జరిగినట్లు మనకు మన పురాణాలలో, పంచాంగాలలో చెప్పిన లక్షల, కోట్ల సంవత్సరాల కాల ప్రమాణం ఇప్పటి శాస్త్రీయతకు అందడం లేదు. ఈ నాటి ఆధునికులు, యువత, ముఖ్యంగా శాస్త్రీయ ఆధారాలపై ఎక్కువ విశ్వాసం కలిగి ఉంటారు. అందువల్ల వారికి శాస్త్రీయ ఆధారాలతో వివరిస్తే త్వరగా స్వీకరిస్తారు, ఆదరిస్తారు.

భారతదేశ౦లోని మహాపురుషుల చరిత్రలు పురాణములుగా వ్రాయబడి ఉన్నాయి. భారతదేశముపై మొదటగా మహమ్మదీయులు దాడి చేయటముతో భారత చరిత్రను వ్రాసిన వారు స్థిరత్వము, ప్రోత్సాహము లేని పరిస్థితులలో చరిత్రలను వ్రాసే స్థితిలో ఉండకపోవడం జరిగింది. ఆంగ్లేయుల పాలన మొదలైన తరువాత ప్రశాంత వాతావరణము ఏర్పడింది. (శ్రీ వేమన పద్యసారామృతము-సి.పి.బ్రౌన్)

చరిత్ర అనగా హిస్(His)=అతని యొక్క, స్టోరీ(storey)=కథ అని ఆంగ్లేయులు వచ్చిన తరువాతే చరిత్ర అనే పదము వాడుకలోకి వచ్చి చరిత్రలను వ్రాయటము మొదలు పెట్టారని కొందరి భావన.

అంతకు ముందు భారతదేశ చరిత్రలను పురాణముల పేరుతో తెలుసుకునే వారు. భారతదేశములో పురాణములను జరిగిపోయిన వాస్తవాలను (చరిత్రలను) తెలుసుకోవడానికో, కాలక్షేపానికో, పుణ్యానికో చదవడము, వినడము అలవాటుగా వస్తున్నది. పురాణములంటే భారతీయులకు అత్యంత విశ్వాసము.

పురాణములలోని వ్యక్తుల జీవిత కథలను, అందులోని నీతి, నిజాయతీలను, సంఘటనలను ప్రజలు నిజమనే నమ్ముతారు. వారిని ఆదర్శంగా తీసుకుంటారు. జన్మనుండి మరణము వరకు సాగే బారసాల, అన్నప్రాశన, అక్షరాభ్యాసము నుండి పుంసవనము, శ్రీమంతము, వివాహము, అప్పగింతలు, మరణము తరువాత పార్థివ శరీరానికి చేసే క్రతువులు వంటి వాటిని మానవుడు కర్మ ప్రధానంగా వేదాల ఆధారంగా క్రమంగా ఏర్పాటు చేసుకుని ఆచరిస్తున్నాడు. ఇతర ఆచార వ్యవహారాలను, వ్రతములను, పూజాది కార్యక్రమములను, అన్నీపురాణాలలో వివరించిన విధముగానే పాటించడం కాలక్రమేణా వేల సంవత్సరాలుగా ఆచారణలోకి వచ్చింది. అందువల్ల మన నిత్య జీవన విధానంలో పురాణాలు ఒక భాగం అయ్యాయని చెప్పవచ్చు!

ఏ విషయమైనా, రిఫరెన్స్ కోసం ఫలానా పురాణంలో ఇలా ఉంది అని చెప్పడం మనకు అలవాటు. అంతగా పురాణాలు మనను ప్రభావితం చేశాయి/చేస్తున్నాయి. పురాణాలకు భిన్నంగా ఏ విషయమైనా స్వల్పంగా ప్రస్తావిస్తే దానిని సీరియస్ గా కొందరు తీసుకుంటారు.

ఈ గ్రంథంలో రామాయణం లోని అనేక అంశాలను శాస్త్రీయ కోణంలో అందించడానికి ప్రయత్నం జరిగింది. అయితే అలా అందించడం పురాణాలను, భారతీయ ఇతిహాస ప్రమాణాలను తక్కువ చేయడం కానీ, వ్యతిరేకించడం కాదని మనవి. ఎందుకంటే ఏ విషయం పైనైనా అనేక దృక్పథాలు వ్యక్తం కావడం కాలానుగుణంగా జరిగే పరిణామం.

ముఖ్యముగా డా. సరోజ బాల గారి పుస్తకం "Ramayana Retold with Scientific Evidence" నుండి కొన్ని జ్యోతిష సంభంధ విషయాలను పునః సమర్పించడం జరిగింది. ఆమె విస్తృతంగా చేసిన పరిశోధనలో ఇచ్చిన కొన్ని చిత్రాలు, సమాచారం ఈ పుస్తకంలో అందించడం జరిగింది. ఇందుకు ఆమె వ్రాసిన పుస్తక పుబ్లిషర్స్, ఆమె యొక్క సాధారణ అనుమతి ఉన్నది.

ఈ పుస్తకములో ప్రముఖులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను రచయితగా నేను సమర్థించడం కానీ, వ్యతిరేకించడం కానీ నా ఉద్దేశ్యం కాదు. కేవలం లభ్యమవుతన్న సమాచారం సేకరించి, అందించడమే ఉద్దేశ్యం. ఎవరి అభిప్రాయాలు వారివి! నిత్య అన్వేషణ, సత్యాన్ని గ్రహించడం మానవుడు అనాదిగా చేస్తున్న ఒక తపస్సు. ఆ దిశగా విజ్ఞులైన పాఠకులు ఈ రచనలోని మంచిని గ్రహిస్తారని, **'అనవసరం, అసంబద్ధమైనవి'** అని తలచిన వాటిని పెద్ద మనస్సుతో వదిలివేస్తారని ఆశిస్తున్నాను.

ఈ రచన ముఖ్య ఉద్దేశ్యం ధర్మ మూర్తి అయిన శ్రీరామ ప్రభువు ఈ ధరిత్రిపై నడయాడిన విషయం **'సత్యం'** అని ఆధునిక యువతకు నిరూపించడమే! ఆ విధంగా ఆయనను యువతకు దగ్గర చేయడమే! నిరూపించాల్సిన అవసరం లేని అంశాలు కూడా ఒక్కోసారి పరీక్షకు నిలుస్తాయి. శ్రీరాముడు యదార్థం కాదు అని వాదించే నాస్తిక మహానుభావుల వాదనలు అసత్యమని నిరూపించడమే ఈ ప్రయత్నం.

అదే విధంగా కాల ప్రమాణాలలో ఉన్న బేధాన్ని ఇవ్వడం చదువరుల అవగాహన కోసమే కానీ అదే సత్యం అని నమ్మబలకడం, తద్వారా ఎవరి మనోభావాలను కించపరచడం కూడా ఉద్దేశ్యం కాదని మనవి. ఎందుకంటే ఆ అభిప్రాయాలు తర తరాలుగా మనలో బలంగా జీర్ణించుకుని ఉన్నాయి. వాటిలో ఏ మాత్రం తేడాలు ఉన్నాయని చెప్పినా దానిని ఎక్కువ మంది అంగీకరించడానికి సుముఖంగా ఉండరు. నమ్మకమే కాల క్రమేణా బలమైన విశ్వాసాలుగా, అదే సత్యమని అనిపించడం సహజం.

అందుకే డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇలా అన్నారు ***" Religion starts where Science ends'*** అని.. అనగా సైన్స్ ముగిసిన దగ్గర మతం మొదలు అవుతుంది".

## 2వ అధ్యాయం - వివిధ రామాయణాలు

ధర్మమూర్తియైన శ్రీరాముని చరితను ఎంత మంది ఎన్ని రామాయణములుగా రచించారో తెలుసుకుంటే ఆశ్చర్యం వేస్తుంది. బహుశా ఇంతటి ప్రాచుర్యం ఉన్న గ్రంథం /రచన మరొకటి లేకపోవచ్చు. మహాభారతం కూడా విశిష్ఠమైనది. అయినా ఇన్ని రచనలు మనకు కనబడవు.

మనకు శ్రీరాముని చరితను మొదటగా అందించినది వాల్మీకి మహర్షి. వాల్మీకి మహర్షి రచించిన మూల రామాయణం సంస్కృతంలో ఉంది. దానికి తెలుగు అనువాదాలు లభ్యం అవుతున్నాయి. ఎన్నో భాషలలో రామాయణం వ్రాయబడినా, సంస్కృతంలో వాల్మీకి మహర్షి వ్రాసిన రామాయణం అనేకులు సరి అయినదిగా (Authentic) భావిస్తారు.

శ్రీరాముని చరిత్రను వర్ణించని కవి లేడంటే అతిశయోక్తి కాదు. ప్రాచీన కాలంలోనే ఇరవై నాలుగు రామాయణాలు ఉన్నాయి. మురారి మహాకవి **'రామాయణ చరిత్రను'** వర్ణించని వారు ఎలా కృతార్థులు అవుతారని ప్రశ్నించాడు. కాళిదాసు, భోజరాజు కూడా రామాయణ మహాకావ్యం యొక్క గొప్పదనాన్ని వచించి ఉన్నారు.

అనేక రామాయణాలు భారతీయ భాషలలో ఉన్నవి ఒక సారి పరికిద్దాము. వాల్మీకి రామాయణం తరువాత దాదాపుగా ఒక వెయ్యి రామాయణాలు వివిధ భాషలలో వ్రాయబడ్డాయి.

'అధ్యాత్మ రామాయణం' లేదా 'ఆధ్యాత్మిక రామాయణం' ను బ్రహ్మాండ పురాణం నుండి సేకరించారు. సాంప్రదాయకంగా ఇది వ్యాసునకు ఆపాదించబడింది. తమిళ సాహిత్యంలో 1 వ శతాబ్దం నుండి రామాయణమునకు సంబంధించిన ప్రస్తావనలు కనిపిస్తాయి.(ఆకనానూరు, పురాణానూరు, మణి మేఖలై, కులశేఖర, తిరుమంగై, నమ్మాళ్వార్ వంటి ఆళ్వారుల సాహిత్యం కనబడుతుంది.

తమిళ కవి 'కంబన్' 11 వ శతాబ్దంలో **'రామావతారం'** అనే గ్రంథాన్ని తమిళంలో రచించాడు. దీనిని 'కంబ రామాయణం' అని పిలుస్తారు. శ్రీరంగంలో అరుణాచల కవిరాయర్ తమిళ ఒపెరాగా 'రామనాటకం'

అనే సంపూర్ణ రామాయణం వ్రాసారు. ఇందుకు సంబంధించిన ప్రస్తావనలు 3వ శతాబ్దం నాటికే తమిళ సాహిత్యంలో కనిపిస్తాయి.

రంగనాథ రామాయణం 13వ శతాబ్దంలో గోనబుద్ధ రెడ్డిచే వ్రాయబడింది. '**మాధవ కందలి**' అనే అస్సాం రచయిత 14 వ శతాబ్దంలో అస్సామీలో వ్రాసిన '**సప్తకాండ రామాయణం**' ఎంతో ప్రాచుర్యం పొందింది. ఇది ప్రాంతీయ ఇండో-ఆర్యన్ భాషలో తొలి అనువాదం.

15వ శతాబ్దంలో 'అతుకూరి మొల్ల' వ్రాసిన '**మొల్ల రామాయణం**' అని పిలువబడే స్వచ్ఛమైన తెలుగు రచన ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈమె ఆంధ్రప్రదేశ్, కడప జిల్లాలోని గోపవరం అనే గ్రామానికి చెందిన శివభక్తుడైన కేసన సెట్టి అనే ఒక కుమ్మరి కుమార్తె! ఏ విధమైన సంప్రదాయ విద్య లేకుండా, ఆమె ఎలాంటి ధనం, కీర్తిని ఆశించక తాను వ్రాసిన సంక్షిప్త రామాయణం ఎవరికీ అంకితం ఇవ్వని భక్తురాలు. ఆమె ఆ సందర్భంలో ఇలా అన్నది.

***రాజిత కీర్తియైన రఘురాము చరిత్రము మున్ గవీశ్వరుల్***

***తేజ మెలర్ప చెప్పి రని తెల్సియు గ్రమ్మర జెప్పనే లనన్ !!***

***భూజన కల్పకం బనుచు, భుక్తికి ముక్తికి మూలమంచు, నా***

***రాజును దైవమైన రఘురాము నుతించిన దప్పు గల్గునే? !!***

ఆమె వ్రాసిన రామాయణం కంద పద్యాలతో కూడిన కావ్యంగా, '**క0ద రామాయణం**' గా ప్రసిద్ధి చెందింది. దీనికి అయినవోలు ఉషాదేవి గారు వ్యాఖ్యానం వ్రాసారు. మోహన్ పబ్లికేషన్స్ వారు ముద్రించారు.

కాశ్మీరీ భాషలో 'అభినాండ' వ్రాసిన లఘు యోగ వాశిష్టం అనే గ్రంథం అసలు యోగ వాశిష్టం యొక్క స0క్షిప్త సంస్కరణ. 6 వ శతాబ్దానికి చెందిన బెంగాలీ రామాయణంలో నాలుగు కాండలే ఉంటాయి. బెంగాలీ భాషలో 14 వ శతాబ్దపు కవి '**కృత్తి బసు ఓజా**' '**కృత్తివాసి రామాయణం**' అనే గ్రంథాన్ని వ్రాశాడు.

15వ శతాబ్దం ప్రారంభంలో బెంగాలీ కవి '**కృత్తిబాస్ ఓజాచే**' బెంగాలీ వెర్షన్ '**కృత్తివాసి రామాయణం**', 15వ శతాబ్దపు కవి '**సరళ దాసు**' యొక్క '**విలంక రామాయణం**' మరియు 15వ శతాబ్దపు కవి '**బలరామ**

**దాసు**' రచించిన '**జగమోహన రామాయణం**' కూడా ఉన్నాయి.(దీనిని దండి రామాయణం అని కూడా పిలుస్తారు ),

'సంత్ ఎకనాథ్' 16 వ శతాబ్దంలో మరాఠీలో '**భావార్థ రామాయణం**" వ్రాశాడు. 'ముల్లా అబ్దుల్ క్వాదిర్ బదా యుని' వాల్మీకి రామాయణంను 16 వ శతాబ్దంలో పెర్షియన్లోకి అనువదించాడు. 16వ శతాబ్దపు కవి '**నరహరి**' కన్నడలో వ్రాసిన '**ఒక తొరవే రామాయణం**', '**అధ్యాత్మరామాయణం**' కూడా ఉన్నాయి. మలయాళంలో 16 వ శతాబ్దంలో '**తుంచత్తు రామానుజన్ ఎఝుతాచన్**' అనే కవి '**ఆధ్యాత్మ రామాయణం**' వ్రాసారు.

ఒక విశేషం ఏమిటంటే మొఘల్ చక్రవర్తి అక్బర్, రామాయణం యొక్క సరళీకృత గ్రంథాన్ని పర్షియన్ భాష లోకి అనువదించడానికి ఫైజీ వంటి పండితులను, అనువాదకులను నియమించాడు. దానిని 'Ramayan –i-faizi' లేదా మొఘల్ రామాయణం అని అంటారు. ఇందులో మూల రామాయణం లోని కొన్ని అంశాలు మార్పులు చేయబడ్డాయి. ముస్లిం న్యాయ సూత్రాలకు అనుగుణంగా కొన్ని మార్పులు చేయబడ్డాయి. అతను తన తల్లి హమీదా బాను బేగంకు అంకితం చేశాడని చెబుతారు , కానీ అందుకు స్పష్టమైన ఆధారాలు లభించలేదు. 1594లో సృష్టించబడిన ఈ మాన్యుస్క్రిప్ట్ కథనంలోని దృశ్యాలతో చిత్రీకరించబడింది. బసవన్, దశవంత్ అనే చిత్రకారులు పర్షియన్-భారత శైలిలో అనేక రంగుల చిత్రాలు గీశారు. అయితే పాత్రలకు కొన్ని సార్లు మొఘల్ దుస్తుల శైలి వాడారు.

మచ్చుకు కొన్ని ..








'**గోస్వామి తులసీ దాస్**' 17 వ శతాబ్దం ప్రారంభంలో అవధి (హిందీకి దగ్గరగా ఉంటుంది) '**రామ్ చరిత మానస్**' రాశారు(1576) . దీనికి వాల్మీకి రామాయణం ప్రేరణ. ఇది అవధిలో ఒక ఇతిహాసంగా భక్తిలో మరింత పాతుకుపోయింది. ఇది '**తులసి-కృత రామాయణం**' అని గుర్తింపు పొందిన ఒక ప్రసిద్ధ కళాఖండం.

గుజరాతీ కవి '**ప్రేమానంద్**' 17వ శతాబ్దంలో రామాయణం యొక్క ఒక వెర్షన్‌ను రాశాడు. '**గురు గోవింద్ సింగ్**' 18 వ శతాబ్దం ప్రారంభంలో 'గోవింద్ రామాయణ్' ను స్వరపరిచారు. దీని పంజాబీ అనువాదం (గురుముఖి స్క్రిప్ట్ ) 1915 లో జరిగింది.

హిందీలోని '**రాధే శ్యామ్ రామాయణం**' ను 19 వ శతాబ్దంలో స్వరపరిచారు. ఇది చాలా మంచి సంభాషణాలతో ఉత్తర భారతంలో '**రామ్ లీలా**' ఉత్సవాలలో ప్రసిద్ధి గాంచింది. అలాగే '**చందా ఝా మైథిలి**' కూడా రామాయణం వ్రాసారు. 18 వ శతాబ్దంలో '**శ్రీధర**' అనే కవి మరాఠీలో రామాయణం వ్రాసారు. 'శ్రీ వీరప్ప మొయిలీ' 21 వ శతాబ్దంలో '**శ్రీ రామాయస్ మహాపేషణం**' వ్రాశారు.

ఈ రామాయణ గ్రంథాలలో మూల ఇతివృత్తం ఒకటే అయినా కొన్ని మార్పులు, చేర్పులు రచయితలచే చేయబడ్డాయి.

మూల రామాయణంలో ఏ మార్పులూ చేయకుండా గీత ప్రెస్ 2008 లో '**శ్రీమద్ వాల్మీకి రామాయణం**' ను ప్రచురించింది (సంస్కృత వచనంతో). ఇందులో ఇవ్వబడిన విషయాలను '**ఎన్సైక్లోపీడియా ఆఫ్ హిందూ**

**మతం**' అనే పేరుతో '**ఇండియా హెరిటేజ్ రీసెర్చ్ ఫౌండేషన్**' సహాయంతో రూప & కం వారిచే ప్రచురించబడింది.

తెలుగులో 'కీ.శే.శ్రీ విశ్వనాథ సత్యనారాయణ' గారు తాను వ్రాసిన '**శ్రీమద్రామాయణ కల్పవృక్షం**' కు జ్ఞాన పీఠ పురస్కారం అందుకున్నారు. అయితే ఇది అనేక కొత్త కల్పనలు, పాత్ర పోషణ, వర్ణనలతో స్వతంత్ర కావ్యంగా నిలుస్తుంది. ఇది పద్య రూపంలో ఉంది. ఈ కావ్యం తెలుగు సాహిత్యంలో ఒక ముఖ్యమైన రచనగా పరిగణించబడుతుంది. దీనిలో శ్రీరాముడుని తెలుగు వారు తమ వాడిగా భావిస్తారు.

అలాగే 20 వ శతాబ్దంలో కన్నడలో ఆ రాష్ట్ర కవి '**కువెంపు**' రచించిన 'శ్రీ రామాయణ దర్శనం' అనే పుస్తకం వ్రాసారు. ఇది కువెంపుకు సాహిత్య అకాడమీ మరియు జ్ఞానపీఠ్ అవార్డులను 1967 లో సంపాదించి పెట్టింది. ఈ రచనలో, 'కువెంపు' రామాయణంలోని పాత్రలను కొత్తగా తన దృష్టికోణంలో చిత్రించారు. మరియు ప్రతి ఒక్కరి ఉద్ధరణ కోసం సర్వోదయ సూత్రాన్ని నొక్కి చెప్పారు. ఇది వాల్మీకి రామాయణం ఆధారంగా రూపొందించ బడింది..

'**విమల్సూరి శ్వేతాంబర మూర్తి**' పూజక శాఖకు చెందిన జైన సన్యాసి. రామాయణం యొక్క మొట్టమొదటి జైన వెర్షన్ మరియు మహారాష్ట్రి ప్రాకృతంలో వ్రాసిన పురాతన సాహిత్య రచన అయిన **"పౌమాచార్యం"** కూర్పుకు అతను బాగా ప్రసిద్ధి చెందాడు. రామాయణం యొక్క జైన సంస్కరణలు '**సంఘదాసగణి వాచక**' యొక్క '**వాసుదేవహిణి**' (సుమారు 4వ శతాబ్దం CE), '**రవిసేన**' యొక్క '**పద్మపురాణం**' వంటివి వివిధ జైన ఆగమాలలో కూడా చూడవచ్చు. 'త్రిశస్తి శలక పురుష చరిత్ర' (63 మంది ప్రముఖుల హాగియోగ్రఫీ), '**శంఘదాసు వాసుదేవ**' మరియు '**గుణభద్రుడు**' వ్రాసిన ఉత్తరపురాణం మరి కొన్ని.

బౌద్ధ మరియు జైన సంప్రదాయాలతో సహా అనేక భారతీయ భాషలలో రామాయణం యొక్క అనేక వెర్షన్లు ఉన్నాయి. '**జైన విశ్వోద్భవ శాస్త్రం**' ప్రకారం, ప్రతి అర్ధకాల చక్రంలో బలరాముడు, వాసుదేవుడు మరియు ప్రతి వాసుదేవుడు అనే తొమ్మిది అవతారాలు ఉంటాయి. జైన రామాయణ కథనాలు ఇతర

రామయణాలకు భిన్నంగా ఉంటాయి. వారి ప్రకారం రాముడు బదులు లక్ష్మణుడు రావణుని చంపాడు. రాముడు జీవిత చరమాంకంలో జైన సన్యాసి అయ్యాడు. ఇలా వారి కథనాలు సాగుతాయి.

రామాయణం యొక్క ప్రముఖ సంస్కృత సంస్కరణలు ఉన్నాయి. కొన్ని ప్రధానంగా వాల్మీకి యొక్క కథనాన్ని వివరిస్తాయి, మరికొందరు తాత్విక ప్రదర్శనలపై ఎక్కువ దృష్టి పెట్టారు.

'**అధ్యాత్మ రామాయణ**' లేదా ఆధ్యాత్మిక రామాయణాన్ని బ్రహ్మాండ పురాణం నుండి సేకరించారు. మరాఠీ లోని తులసీ దాస్ రామ్ చరిత మానసకు ఇది ప్రేరణగా భావిస్తారు. '**వాల్మీకి రామాయణం**' రాముడి మానవ స్వభావాన్ని నొక్కిచెప్పగా, '**ఆధ్యాత్మ రామాయణం**' రాముడుని భగవంతునిగా చూపిస్తూ చెబుతుంది. ఇది వాల్మీకికి సమాంతరంగా ఏడు కాండలుగా నిర్వహించబడుతుంది.

'**వశిష్ఠ రామాయణం**' (సాధారణంగా యోగ వాశిష్ఠం అని పిలుస్తారు) సాంప్రదాయకంగా 'వాల్మీకి' కి ఆపాదించబడింది. ఇది ప్రధానంగా వశిష్ఠుడు మరియు శ్రీరాముని మధ్య సంభాషణ, దీనిలో విశిష్ఠ అద్వైత వేదాంతం యొక్క అనేక సూత్ర సిద్ధాంతాలను వివరించడం జరిగింది. అంతర్గతంగా ఇది చాలా కథలను కలిగి ఉంది.

గోండ్ అనే గిరిజన తెగ వారికి '**గోండ్ రామాయణి**' అనే పిలువబడే రామాయణం యొక్క స్వంత వెర్షన్ ఉంది. ఇది మౌఖిక జానపద ఇతిహాసాల నుండి తీసుకోబడింది. ఇది లక్ష్మణుడిని కథానాయకుడిగా కలిగి ఉన్న ఏడు కథలను కలిగి ఉంది.

కేరళ వయనాడ్‌లోని ఆదిమ తెగలో ప్రబలంగా ఉన్న రామాయణం యొక్క మౌఖిక వెర్షన్ అయిన '**ఆదియ రామాయణం**' లో, సీత వయనాడ్‌లోని పుల్పల్లికి చెందిన ఆదిమ స్త్రీ. ఇందులో కథ విచిత్రంగా ఉంటుంది. నయనార్ల పాటలలో కూడా రావణుడు, శివుని పట్ల భక్తి ప్రకటితమవుతాయి.

రామాయణ కథ ఇతర సంస్కృత గ్రంథాలలో కూడా వివరించబడింది. రామయణ గాథ , మహాభారతం, విష్ణు పురాణంతో పాటు అగ్ని పురాణంలో కూడా కనిపిస్తుంది. కొద్ది కథ వ్యాస విరచిత దేవీ భాగవతంలో కనబడుతుంది.

కంబోడియా, ఇండోనేషియా, ఫిలిపిన్స్, థాయ్ లాండ్, లావోస్, బర్మా , నేపాలీ, మాల్దీవియన్, వియత్నామీస్, టిబెట్, చైనీస్ మరియు మయన్మార్ వెర్షన్లు కూడా ఉన్నాయి. ఇక్కడ రామాయణం ఆధారంగా మౌఖిక కథ చెప్పే విస్తృతమైన సంప్రదాయం ఉంది. ఈ ఆగ్నేయాసియా దేశాలలో రామ కథ వేరు వేరుగా చెప్ప బడింది.

ఇవి కాక మనకు అనేక రామాయణ రచనలు కనబడతాయి. వాటిలోని కొన్నిటిని మచ్చుకు పాఠకుల సమాచారం కోసం ఇస్తున్నాను.

1. అధ్యాత్మ రామాయణం- మునిపల్లె సుబ్రమణ్య కవి
2. వాల్మీకి రామాయణం- డా. కాకునూరి సూర్య నారాయణ మూర్తి
3. ఆనంద్ రామాయణం –వాల్మీకి కి అపాదించబడింది
4. అద్భుత రామాయణం- ఇందులో అహిరవణుడి కథ ఉంది-
5. రంగనాథ రామాయణం (తెలుగు)
6. కాకావిన్ రామాయణం (ఇండోనేషియా)
7. హికాయత్ సెరిరామ్ (మలేషియా)
8. రామవత్తు (మయన్మార్)
9. టెరానో యసునోరి (జపనీస్)
10. రాంజాటక (లావోస్)
11. భక్త రామాయణం (నేపాల్)
12. ఖోతని రామాయణం (తుర్కిస్తాన్)
13. మాసిహి రామాయణం (పెర్షియన్)
14. రామకర్ – కంబోడియా
15. జానకి హారస్ – కుమార దాసా –సంస్కృతం

16. మలేరాజ్ కథవ్ – సింహళం

17. కవిత దర్శ కిన్రాస్ –పన్స్ –పా (టిబెటన్)

18. రామ్కెర్టీ-రియార్కర్ (కంబోడియా ఖైమర్)

19. రామ్కియెన్ (థాయిలాండ్)

20. ఖోతని రామాయణం (తుర్కిస్తాన్)

21. జీవాక్ జాతక (మంగోలియా)

22. షేక్ సాది చేత దస్తాన్-ఎ-రామ్-ఒ-సీత

23. దశ్రాత్ కాథనం

24. అగస్త్య రామాయణం

25. బౌద్ధ రామాయణం – రామ పండితుడు

26. బౌద్ధ లంకావతార సూత్రం

రామాయణంపై దాదాపు ముప్పై మూడు(33) వ్యాఖ్యానాలు ఉన్నాయి. వాటిలో '**మహేశ్వర తీర్థ**' యొక్క '**తత్త్వదీపం**' (తత్త్వదీపిక అని కూడా పిలుస్తారు), '**గోవిందరాజుల భూషణం**' (గోవిందరాజీయం అని కూడా పిలుస్తారు), '**శివసహాయ**' యొక్క '**శిరోమణి యోగిత**', మహాదేవుడు, నాగోజీ భట్ట లేదా '**రామవర్మ**'చే రామానుజుల రామానుజీయం, అహోబల తానిక్లోకి అనేవి ప్రముఖంగా ఉన్నాయి. తిలకం, తిలక భూషణ మరియు శిరోమణి అనే మూడు వ్యాఖ్యానాలను '**తికత్రయ**' (అనగా వ్యాఖ్యాన త్రయం) అని పిలుస్తారు .

ఎంతో ప్రజాదరణ పొందిన ఈ ఇతిహాసం యొక్క బహుళ ఆధునిక, ఆంగ్ల భాషా అనుసరణలు ఉన్నాయి, అవి '**అమిష్ త్రిపాఠి**' రాసిన '**రామ చంద్ర సిరీస్**', '**అశోక్ బ్యాంకర్**' రాసిన '**రామాయణ సిరీస్**' మరియు '**ఆనంద్ నీలకంఠన్**' రాసిన పౌరాణిక నవల '**అసుర: టేల్ ఆఫ్ ది వాంక్విష్డ్**' మరో మరింత ప్రజాదరణ పొందిన నవల.

మరో భారతీయ రచయిత 'దేవదత్ పట్నాయక్', **'సీత ది బుక్ ఆఫ్ రామ్'** మరియు హనుమంతుడి రామాయణం అనే మూడు వేర్వేరు పునర్విమర్శలు మరియు రామాయణ వ్యాఖ్యానాలను ప్రచురించారు. ఇంకా అనేక ఆంగ్ల రచనలు ఉన్నాయి. ఇవి కాక ఇంకా అనేక రామాయణాలు భారత దేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ వ్రాయబడ్డాయి. వాటిని Annexure -2 లో చూడవచ్చు. వీటిని పాఠకుల సమాచారం కోసం అనుబంధంలో ఇవ్వడం జరిగింది.

రామాయణం భారతదేశం మరియు భారతీయులపై భౌగోళికంగా, చారిత్రకంగా తీవ్ర ప్రభావాన్ని చూపింది. దేశవ్యాప్తంగా గ్రామాలు మరియు పట్టణాలకు, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్ మరియు పశ్చిమ బెంగాల్‌లకు రాంపూర్ అత్యంత సాధారణ పేరు. ప్రజలు ఒకరినొకరు పలకరించుకోవడానికి 'రామ్' 'రామ్ భయ్యా' , 'సీతా బహెన్' వంటి పదాలు ఉపయోగించడం చాలా సాధారణం. భరత్, లక్ష్మన్, కౌసల్య, సుమిత్ర, హనుమాన్ పేర్లు కూడా సర్వ సాధారణం.

కొందరు రామాయణమును హనుమంతుడు కూడా వ్రాశాడని చెబుతారు. యుద్ధం అయిపోయినాక హనుమంతుడు ఒక పర్వతం మీద కూర్చుని తన గోళ్లతో రామాయణం వ్రాశాడాని, దానిని వాల్మీకి మహర్షికి చూపిస్తే, ఆయన కళ్లలో నీళ్ళు పెట్టుకుని, అద్భుతంగా ఉందని ఇక తన రామాయణం ఎవరు చదువుతారని బాధ పడితే హనుమంతుడు దానిని నాశనం చేశాడనీ అందువల్ల అది బయటకు రాలేదని చెబుతారు (ఇది కల్పితం కావచ్చు-దీనికి ఆధారం లేదు).

ఇంతటి వైశిష్ట్యం ఉన్న రామాయణమును విమర్శించే వాళ్లూ లేకపోలేదు. శ్రీరాముడుని, రామాయణ గ్రంథంలోని కొన్ని విషయాలను విమర్శిస్తూ 'రంగనాయకమ్మ' అనే రచయిత్రి 1974 లో మూడు సంపుటాలుగా **'రామాయణ విష వృక్షం'** పేరుతో ఒక పుస్తకం వ్రాసింది. వామపక్ష భావాలు కల కొంత మంది ఆమెకు మద్దతు పలుకుతూ అనేక విమర్శలు చేశారు. కొడవకంటి కుటుంబరావు ఈ పుస్తకం పై ఒక పరిశీలనా గ్రంథం వ్రాసారు.

అయితే ఈమె వ్రాసిన పుస్తకానికి ప్రతి విమర్శ చేస్తూ, ఆమె వాదనలను ఖండిస్తూ శ్రీమతి డా. తెన్నేటి హేమ లత అనే రచయిత్రి '**రామాయణ విష వృక్ష ఖండన- లత రామాయణం**' అనే రచనను వెలువరించారు. ఇది శ్రీ దుర్గా బుక్ సెంటర్ , విజయవాడ వారిచే 1977 లో ప్రచురితం అయింది. ప్రముఖ రచయిత శ్రీ పోతుకూచి సాంబశివ రావు గారి ప్రశంస పొందింది. నిజంగా ఆమె అభినందనీయురాలు.

రామాయణం వట్టి కథ కాదు! శ్రావ్యంగా గానం చేయబడ్డ ఒక అద్భుతమైన గాన మాధురి! మొదటి సారి వాల్మీకి మహర్షి తన శిష్యులైన కుశ లవులతో శ్రీరాముని ఎదుటనే గానం చేయించాడని చెబుతారు. వాళ్ల గొంతులో అది ఇంకా శ్రావ్యం! శ్రుతి లయ బద్ధం అని పేరు పొందింది.

ఇప్పటికీ రామాయణమును చక్కటి పాటల మాదిరిగా విన్న అందరూ మాటి మాటికీ పాడుకొన్నారు. కొందరు వ్రాసి పెట్టుకున్నారు. అందరూ ఆ కుశలవుల మాదిరిగానే అదే స్వరంలో ఆ పాట పాడుకొని గుండెల్లో నింపుకొన్నారు. రామాయణ గాథ మీద అనేక భాషలలో సినిమాలు, టివి లు వచ్చాక సీరియళ్లు వచ్చాయి. వీటిలో సంపూర్ణ రామాయణం, లవకుశ, రామానంద సాగర్ రామాయణం ఎంత ప్రాచుర్యం పొందాయో అందరికీ తెలుసు.

# 3వ అధ్యాయం - రామాయణం మునులు, ఋషులు,పారాయణం చేయడానికి కారణం ఏమిటి?

ఆత్మ దర్శనం పొందిన గొప్ప గొప్ప యోగులు, సిద్ధులు, ఋషులు, యోగులు, మునులు ఎంత గొప్ప మహా రాజు అయినా, చక్రవర్తిని అయినా పొగడడం, కీర్తించడం, భగవంతునిగా అంగీకరించడం జరగదు. ఎందుకంటే వారు అధికారానికి, ఐశ్వర్యానికి విలువ ఇవ్వరు. కేవలం భగవత్ లక్షణాలు ఉంటేనే వారు అలా చేస్తారు. అనేక కల్పాలలో, అనేక అవతారాలు జరిగాయి. కానీ శ్రీ రాముడినే మునులు, ఋషులు ఎందుకు అంతగా అన్ని లక్షల కావ్యాలలో కీర్తించారు?

దీనికి కారణం ఏమిటంటే, అన్ని అవతారాలలో శ్రీరాముని అవతారం సర్వోత్కృష్ట మైనది. శ్రీరాముడు భగవంతుని సుగుణాలు, లక్షణాలు అన్నీ ఉన్న వాడు. ఆయన సౌందర్య సార సర్వస్వం. ఆయన పరమ మాధుర్య నిలయుడు. పరాక్రమంలో ఎవరూ ఆయనకు సాటిరారు. అయినా అంత వినయ సంపన్నుడు. అన్ని నైపుణ్యాలు కలవాడు. తనను శరణు కోరినవాడు ఎవరైనా ఆశ్రయం ఇచ్చేవాడు. ఈ సమస్త లోకాల్లో ఆయనకు సాటి అయిన వారు లేరు. అన్ని లోకాలలో ఉన్న సుగుణాలు అన్నీ ఆయనలో ఉన్నాయి. ఈ విషయం '**ప్రశ్న రాఘవం**' ధృవీకరిస్తుంది.

వేద వేద్యుడు, పరాత్పరుడు అయిన శ్రీరాముడు దశరథ మహారాజు, కౌసల్య పుత్రుడుగా అవతరించగానే అన్ని వేదాలు వాల్మీకి మహర్షి నోటినుండి రామాయణ గాథగా వెలువడ్డాయి. ప్రతి కల్పంలోనూ, వాల్మీకి మరియు ఇతర ఋషులు మునులు జన్మించి ఆ శ్రీరాముని తమ ఇష్ట దైవంగా ఆయన దివ్య చరిత్రను గానం చేశారని చెబుతారు. మొట్టమొదటగా వాల్మీకి 'రామాయణం' ను రచించిన తరువాత , దానిని ఆధారం చేసుకుని అనేకులు తమకు కలిగిన హృదయ స్పందనలు, అనుభవాలను, దర్శనాల ఆధారంగా అనేక రామాయణ కావ్యాలను గానం చేశారు.

అన్ని రామాయణాలలో మనకు కొన్ని విషయాలు దాదాపుగా ఒకేలాగా చెప్పబడ్డాయి. అవి ఏమిటంటే...

1. శ్రీరాముడు పురుషోత్తముడు-ధర్మ మూర్తి-తనను శరణు అన్నవారిని చేరదీశాడు.
2. సీతాదేవి ఉత్తమ స్త్రీ - ఎల్లవేళలా తన భర్తను ఆమె అనుసరించింది - ఆయన వియోగాన్ని ఒక్క క్షణం కూడా భరించలేక పోయేది.
3. మనసా, వాచా, కర్మణా స్వామి భక్తి ఏమిటో లక్షణ స్వామి, హనుమంతుడు చూపారు.
4. స్నేహ ధర్మాన్ని గుహుడు, సుగ్రీవుడు ఆచరించి చూపారు.
5. అధర్మం చేసినవారు ఎప్పటికైనా నశిస్తారు.

శ్రీ మహాభారతంలోని రామోపాఖ్యానం లోనూ, భాగవతం, ఇతర పురాణాలలో చెప్పబడ్డ రామయణం కథలోనూ, వాల్మీకి రామాయణంలోనూ సల్ప తేడాలు ఉన్నాయి.